**విలేఖరులు కావలెను**



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

**98665 32777**

todaytelangananews6@gmail.com
www.todaytelangananews.com



TO-DAY TELANGANA News Channel

# టుడే తెలంగాణ

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


**పంచాంగం - 21 సెప్టెంబర్ 2025 - ఆదివారం**

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - వర్ష ఋతువు
భాద్రపద మాసం - కృష్ణపక్షం
సూర్యోదయం - ఉ. 6:08
సూర్యాస్తమయం - సా. 6:09
తిథి - అమావాస్య రా. 1:25ం వరకు
తరువాత పాడ్యమి
సంస్కృత వారం - భాను వాసరః
నక్షత్రం - పూర్వ ఫల్గుని(పుబ్బ) ఉ. 9:29 వరకు
తరువాత ఉత్తర ఫల్గుని(ఉత్తర)
యోగం - శుభ రా. 7:46 వరకు
కరణం - చతుష్పాద మ. 12:49 వరకు, చతుష్పాద మ. 12:49 వరకు
వర్జ్యం - సా. 5:18 నుండి రా. 7:01 వరకు
దుర్ముహూర్తం - సా. 4:33 నుండి సా. 5:21 వరకు
రాహుకాలం - సా. 4:39 నుండి సా. 6:09 వరకు
యమగండం - మ. 12:09 నుండి మ. 1:39 వరకు
గుళికకాలం - మ. 3:09 నుండి సా. 4:39 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:32 నుండి తె. 5:20 వరకు
అమృత ఘడియలు - తె. 3:38 నుండి తె. 5:21 వరకు
అభిజిత్ ముహూర్తం - ఉ. 11:45 నుండి మ. 12:33 వరకు


సంపుటి: 3 సంచిక: 01 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ ఆదివారం, సెప్టెంబర్ 21 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


## ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

● అందుకోసం వివిధ పథకాలు అమలు చేస్తున్నాం ● ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో భరోసా ● వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లే దుస్థితి లేదు ● మహిళాశక్తి కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్,సెప్టెంబర్20:** మహిళలను కోటీశ్వరులను చేసేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉన్నాయని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. హైదరాబాద్ లో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భట్టి విక్రమార్క హాజరయ్యారు. హైదరాబాద్‌లోని యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో జరిగిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోమంత్రులు సీతక్క, వివేక్, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడం తమ లక్ష్యమని, మహిళలను ఇప్పటికే 150 ఆర్టిసి బస్సులకు యజమానులను చేశామని తెలియజేశారు. మరో 450 ఆర్టిసి బస్సులకు మహిళలను యజమానులను చేయబోతున్నామని, మహిళలు ఇక వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ. 7,422 కోట్లు- చెల్లించిందని, 96 లక్షల కుటు-ంబాలకు సన్నబియ్యం అందించామని అన్నారు. 41 వేల రేషన్ కార్డులు ఇచ్చామని, వడ్డీలేని రుణాలతో మహిళలు వ్యాపారాలు చేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహిళలు మహారాణులుగా ఉండాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి సీతక్క మిగతా2లో...



## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

### కోర్టు భవనాలు, మౌళిక వసతులపై చర్చ

**హైదరాబాద్,సెప్టెంబర్20:** తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

అదే మనకు అతిపెద్ద శత్రువు

విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



**గాంధీనగర్, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మిగతా2లో...

## దిగ్గజ సంస్థలకు శరాఘాతం


ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ




## యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

- ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక



## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం మిగతా2లో...

## కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు









## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్,సెప్టెంబర్20:**రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజాయికి అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటు-ందని అధికారులు అంచనా వేస్తున్నారు. మహిళా ప్రయాణికురాలిని అరెస్ట్ చేసిన పోలీసులు, మత్తుపదార్థాల అక్రమ రవాణాకు సంబంధించి కేసు నమోదు చేశారు.

## వీసా రుసం పెంపుతో తీవ్ర నష్టం

అనేక టెక్ కంపెనీలు మూతపడే ప్రమాదం

తెలుగు రాష్ట్రాల టెక్కీలకు తీరని నష్టం

కేంద్రం చోద్యం చూస్తోందన్న శ్రీధర్ బాబు



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యాని ంచారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించు కొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైం దని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# దిగ్గజ సంస్థలకు శరాఘాతం

## ●ట్రంప్ వీసా ఛార్జీలతో ఆర్థికంగా దెబ్బ

**వాషింగ్టన్, సెప్టెంబర్ 20:** హెచ్-1బీ వీసా కోసం కలలు కంటోన్న భారతీయుల నెత్తిన మరో బాంబు పేల్చారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ఈ పరిణామం భారతీయులపై తీవ్ర ప్రభావమే చూపించనుంది. భారత్‌కు చెందిన పలు దిగ్గజ సంస్థలు అత్యధికంగా హెచ్-1బీ వీసాల తోనే అమెరికాలో తమ వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నాయి. అటు అగ్రరాజ్య కంపెనీలు కూడా ఈ వీసాలతో ఎక్కువమంది భారతీయులను నియమించుకుంటున్నాయి. యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ డేటా ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరం జూన్ 30 వరకు.. అమెరికా జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాల్లో అత్యధికంగా అమెజాన్ దక్కించుకుంది. ఇక, ఈ జాబితాలో భారత్‌కు చెందిన టీసీఎస్ రెండో స్థానంలో ఉంది. ఇన్ఫోసిస్, విప్రో, -టె-క్ మహీంద్రా వంటి భారతీయ సంస్థలు కూడా ఉన్నాయి.ఈ విధానంతో ఆయా కంపెనీలు తీవ్రంగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం ఐటీ కంపెనీలకు ఒక ఛాలెంజ్ అని గ్లోబల్ ట్రీ- కెరియర్స్ డైరెక్టర్, విదేశీ విద్యారంగ నిపుణుడు ఆలపాటి శుభకర్ అన్నారు. చిన్న టెక్ కంపెనీలకు ఇది పెనుభారంగా మారనుందని తెలిపారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులకు ఈ విధానం లాభం చేకూరుస్తుందని అదే సమయంలో తక్కువ ప్రతిభ గల ఉద్యోగులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయన్నారు.

# వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

# మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

అవార్డు అందుకోనున్నారు. సెప్టెంబర్ 23న 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవంలో మోహన్ లాల్‌ను సైతం భారత ప్రభుత్వం దాదాసాహెబ్ పురస్కారంతో సత్కరించబోతోంది. ఇక నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా మలయాళ చిత్రసీమలో తనదైన ముద్ర వేశారు మోహన్ లాల్. ఆయన గత ఏడాది 'బారోజ్' మూవీతో దర్శకుడిగా మారారు. దీనిని త్రీడీలో ఆయన తెరకెక్కిం చారు. 'ఎంపురాన్' లాంటి భారీ యాక్షన్ సినిమాలనే కాకుండా%Ô% 'తుడరుమ్' లాంటి మీడియం బడ్జెట్ చిత్రంలోనూ ఆయన నటించారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప'లోనూ మోహన్ లాల్ అతిథి పాత్రలో నటించి ప్రేక్షకులను అలరించారు. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ' దీపావళికి వివిధ భాషల్లో విడుదల కానుంది. అదేవిధంగా మోహన్‌లాల్ నటిస్తున్న పేట్రియాట్ మూవీ సెట్స్‌పై ఉండగా, 'దృశ్యం -3' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌ను జరుపుకుంటోంది. ఇక మోహన్‌లాల్ ఇప్పటివరకు 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. పలుసార్లు ఫిలింఫేర్ అవార్డులు, కేరళ రాష్ట్ర అవార్డులను ఆయన దక్కించుకున్నారు. సినీ రంగానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మభూషణ్ అవార్డులను మోహన్‌లాల్‌కు అందజేసింది. ఇప్పుడు అత్యున్నత పురస్కారం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఆయనను ఎంపికచేశారు.

# వీసా రుసుం పెంపుతో తీవ్ర నష్టం

**హైదరాబాద్,సెప్టెంబర్20:** హెచ్-1బీ వీసా రుసుం పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెలువరించిన ఉత్తర్వుల వల్ల భారతీయ టెక్ కంపెనీలకు తీవ్రనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలంగాణ ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ముఖ్యంగా భారతీయ నిపుణలకు ఇదో ప్రమాదకరంగా పరిణమించ నుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఏపీలోని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులపై పెద్దఎత్తున ప్రభావం ఉంటుందని అన్నారు. . ట్రంప్ నిర్ణయంతో చిన్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు మూసుకొని వెళ్లిపోవాల్సిందే. విదేశాల నుంచి వచ్చే రెమి-టె-న్స్ తగ్గితే భారత్ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడుతుంది. హెచ్1బీ వీసా పొందుతున్న వారిలో టెక్ సంబంధిత ఉద్యోగులే అధికం అని శ్రీధర్‌బాబు అన్నారు.ఇప్పటికే 50 శాతం టారిఫ్‌లతో ట్రంప్ సర్కారు భారత్‌కు తీవ్ర నష్టం చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందన్నారు. దౌత్యపరంగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. అన్ని టెక్ కంపెనీలకు నష్టం వాటిల్లేలా, మెరుగైన ఉద్యోగాలు పొందాలనుకునే వారి ఆశలపై నీళ్లు చల్లేలా ట్రంప్ ఉత్తర్వులు ఉన్నాయి. అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరపడంలో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. . దేశంలోని రాష్ట్రాలతో సంబంధాల్లోనూ

# రాష్ట్రంలో 9 గుర్తింపులేని రాజకీయ పార్టీలు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలకు చెందినవే. వీటిలో నాలుగు పార్టీలు హైదరాబాద్‌కు, మరో నాలుగు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు, ఒకటి భద్రాద్రి - కొత్తగూడెం జిల్లాకు చెందినది. ఈ పార్టీలను రద్దు చేసినట్లుగా జిహెచ్‌ఎంసి కమిషనర్ హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారితోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపించామని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కాపాడటమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రద్దయిన పార్టీల్లో ఆల్ ఇండియా ఆజాద్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఒబిసి పార్టీ, బిసి భారత దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, లోక్ సత్తా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి, తెలంగాణ ఇండిపెండెంట్ పార్టీ ఉన్నాయి.**10 పార్టీలకు నోటీసులు.. గుర్తింపు రద్దు హెచ్చరిక** రాష్ట్రంలో నమోదైన 10 గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు(ఆర్‌యుపిపి) షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వాటి కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ 10లోపు సమాధానం ఇవ్వకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. సెప్టెంబర్ 19న ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకే ఈ నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులను నోటీసులు అందజేయాలని, జాతీయ-స్థానిక పత్రికలలో ప్రచురణతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారులు నిర్దిష్ట ఫార్మాట్‌లో సవివరమైన నివేదికలు తయారు చేసి, ఈ పార్టీలు కొనసాగించాలా లేదా గుర్తింపు రద్దు చేయాలా అన్న దానిపై స్పష్టమైన సిఫారసులు ఇవ్వాలని సిఇఒ ఆదేశించారు. **నోటీసులు అందుకున్న పార్టీలు** బహుజన రాష్ట్రమ్ సమితి (హైదరాబాద్),ఇండియన్ రక్షక నాయకుడు పార్టీ (నారాయణపేట),జై మహా భారత్ పార్టీ (జోగులాంబ గద్వాల్),జై స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),మజ్లిస్ మార్కజ్- ఏ-సియాసీ పార్టీ (హైదరాబాద్),నవ ప్రజా రాజ్యం పార్టీ (ఆదిలాబాద్),న్యూ ఇండియా పార్టీ (పెద్దపల్లి),ప్రజా స్వరాజ్ పార్టీ (రంగారెడ్డి),శ్రమజీవి పార్టీ (మేడ్చల్-మల్కాజిగిరి),తెలంగాణ ఇంటి పార్టీ (నల్గొండ)

# ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. గతంలో డబ్బుల కోసం మగవారిపై ఆధారపడే పరిస్థితి ఉండేది. మహిళలు ఆర్థికంగా బలపడేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాలు తీసుకువచ్చింది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం. మహిళలకు కుట్టుమిషన్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌లు ఏర్పాటు- చేశాం. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ మహిళా సంఘాలకు అప్పగించాం. సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారు. ఉచిత బస్సు సౌకర్యం అందిస్తుంటే.. భారత రాష్ట్ర సమితి ఈ పథకాన్ని అగౌరవపరుస్తూ మహిళలపై విమర్శలు చేస్తోందని మంత్రి సీతక్క అన్నారు. మహిళల సంక్షేమం, సాధికారత పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, వివేక్‌ల సహకారంతో తెలంగాణ మహిళల అభ్యున్నతికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల సంక్షేమాన్ని కోరే పార్టీ. ఇందిరమ్మ కాలంలోనే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారు. ఉక్కుమహిళగా నిలిచిన ఇందిరా గాంధీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మ - ఇద్దరూ మహిళల సాధికారతకు ప్రతీకలని అన్నారు.గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఏర్పడ్డాయి. నేడు ప్రతి ఏడాది 25 వేల కోట్ల బ్యాంకు రుణాలు మహిళలకు ఇస్తున్నాం. ఆ రుణాలతో మహిళలు పెట్రోల్ బంకులు, శక్తి క్యాంటీ-న్లు, సోలార్ ప్లాంట్లు- ఏర్పాటు- చేస్తున్నారు. మహిళల ద్వారా నడిచే వ్యాపారాలు కోట్లలో ఆదాయాన్ని రాబడుతున్నాయని సీతక్క వివరించారు. నారాయణపేట మహిళా సంఘం ఆరు నెలల్లోనే 13.80 లక్షల ఆదాయం సంపాదించిందని చెప్పారు. హైదరాబాద్ నగరంలో 35 ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ద్వారానే నడుస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా.. ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా మహిళా సంఘాలను ఆర్టీసీ అద్దె బస్సుల యజమానులుగా చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాల యూనిఫామ్‌లు కూడా మహిళా సంఘాల ద్వారానే కుట్టిస్తున్నారు. దీంతో వారికి ఏటా 30 కోట్ల ఆదాయం వస్తోంది. మహిళా సంఘ సభ్యుల కోసం 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా కల్పించాం. ఇప్పటి వరకు 40 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు చెల్లించాం అని వివరించారు. బీఆర్ఎస్ మహిళలతో దుర్మార్గంగా వ్యవహరించింది. మహిళల 1,800 కోట్ల పొదుపు డబ్బులను కూడా మింగేసింది. నాసిరకం బతుకమ్మ చీరలు ఇచ్చి మహిళలను అవమానపరిచిందన్నారు. ఇప్పుడు ఉచిత బస్సు ప్రయాణం పై తప్పుడు వీడియోలు సృష్టించి మోసం చేయాలని చూస్తోంది. బతుకమ్మ పండుగను రాజకీయాలతో కలుషితం చేస్తోంది. మహిళలు ఇకపై మోసపోవద్దని ఆమె పిలుపునిచ్చారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలని సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రతి మహిళా సంఘం ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తూ ఆర్థికంగా నిలబెడతాం. మహిళలు బలంగా ఉంటే కుటుంబం బలంగా ఉంటుంది, దేశం బలంగా ఉంటుంది. కాబట్టి మహిళలందరూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని సీతక్క అన్నారు.

# కాంగ్రెస్‌లోకి వెళ్లే ఆలోచన లేదు

**కొత్త పార్టీపైనా ఇప్పడే నిర్ణయం తీసుకోలే**

**ఇరిగేషన్‌పై గతంలోనే కెటిఆర్‌ను హెచ్చరించా**

**ఆల్మట్టిపై సిఎం పెదవి విప్పాల్సిందే**

**రాజకీయాల్లో తొక్కుకుంటూ ముందుకు పోవాల్సిందే**

**మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత**



**/హైదరాబాద్,సెప్టెంబర్20:** సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా -ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ఫోన్ ద్వారా కూడా తన రాజీనామాను తెలియచేశానని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీ లు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. తనతండ్రి పార్టీ పెట్టేప్పుడు కూడా అనేకందిని సంప్రదించారని, తానూ అదే చేస్తున్నానని అన్నారు. తండ్రి పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కూతురిని తానేనని అన్నారు. ఆదివారం చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎంరేవంత్ రెడ్డి ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నా రేమో? నని ఎద్దేవా చేశారు. నిజానికి వెళితేగిలితే రేవంత్ బయటకు వెళతారేమోనని అన్నారు. కాళేశ్వ రం అంశంలో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమ వుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వ రు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.

# యువత ఆకాంక్షలు విస్మరిస్తే తస్మాత్ జాగ్రత్త

## ప్రభుత్వలకు వ్యతిరేకంగా ఉద్యమాలు తప్పవు: కెటిఆర్ హెచ్చరిక

**హైదరాబాద్,సెప్టెంబర్20:** యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోదీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీ-పడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు.. అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హిరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించిన ప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపో యిందో

TO-DAY TELANGANA News Channel

# సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 20 తేదీ నుండి ఈనెల 30 వ తేది వరకు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ లినరసింహ ఐపిఎస్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహింస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయ బడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీ స్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. లు ఉపయోగించవద్దు అన్నారు.

## పోలీస్ అధికారులటి సమీక్ష సమావేశం నిర్వహించిన సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

**- విధుల నిర్వహణలో సమయపాలన ఉండాలి.**
**- కేసుల్లో శిక్షలు అమలయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలి.**
**- విధుల నిర్వహణపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాల ఇవ్వాలి.**
**- కేసుల నమోదు, దర్యాప్తులో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రోసిజర్ పాటించాలి, నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి.**
**- ప్రతి పిర్యాదు అంతర్జాలంలో నమోదు చేయాలి.**
**- సి సి కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా కార్యాలయం నందు గల కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేయాలి.**
**- సోషల్ మీడియా పోస్ట్ లపై నిఘా.**
**... కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.**

**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట :** సూర్యపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారి కె.నరసింహా ఐపిఎస్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు శ్రీధర్ రెడ్డి మరియు ప్రసన్న కుమార్, రవి పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితిపై, పోలీస్ స్టేషన్ల పనితీరు, పెండింగ్ కేసుల పరిష్కారం, జిల్లాలో రాత్రి గస్తీ విధానాలపై సమీక్ష నిర్వహించారు. పోలీసు సిబ్బందికి ప్రతిరోజు రోల్ కాల్ నిర్వహించి విధులు నిర్వహణ, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితులు చేయాల్సిన పనుల గురించి వివరించాలి అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులపై, డయల్ 100 కాల్స్ పై వేగంగా స్పందించాలి, ఎన్ఫోర్స్మెంట్ చేస్తూ అక్రమరవాణా, అసాంఘిక చర్యలు నిరోధించాలి అన్నారు. నేరాల నివారణ, విచారణల పురోగతి, మరియు ప్రజలతో పోలీసుల పరస్పర సంబంధాల మెరుగుదలపై దృష్టి పెట్టాలి అని నైపుణ్యాలను వృద్ధి చేసుకుని పని చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ శ్రీ నరసింహ ఐపిఎస్ పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలతో మరింత సమీపంగా ఉండి, నేరాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పనిచేయాలని సూచించారు. విధుల నిర్వహణలో సమయపాలన ఉండాలి. కేసుల్లో శిక్షలు అమలయ్యేలా నాణ్యమైన దర్యాప్తు చేయాలి. విధుల నిర్వహణపై సిబ్బందికి స్పష్టమైన ఆదేశాల ఇవ్వాలి, కేసుల నమోదు, దర్యాప్తులో స్టాండర్డ్ ఆపరేటర్ ప్రోసిదర్ పాటించాలి, నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలి అని సూచించారు. జిల్లాలో పెట్రోలింగ్ పటిష్టంగా ఉండాలి, డయల్ 100 కాల్స్ పై త్వరగా స్పందించాలి అని తెలిపినారు. రాత్రి సమయంలో అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రతి అంశాన్ని సిఐ లు, డి.ఎస్.పి లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎక్కువ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలో ఉన్న కమాండెంట్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదును పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టం అంతర్జాలం నందు నమోదు చేయాలి నిరంతర పర్యవేక్షణ ఉండాలి.











### సోషల్ మీడియా పై పోలీసు ప్రత్యేకంగా నిఘా

ప్రస్తుత సమాజంలో వ్యక్తి జీవనశైలి పై సోషల్ మీడియా ప్రభావం పెరిగిపోయినది వినియోగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి, ఇతరుల మనోభావాలు కించపరిచే సమాచారం సోషల్ మీడియాలో వ్యాప్తి చేయడం చట్ట రీత్యా నేరం. ఐటి చట్టం ప్రకారం జైలు శిక్ష, జరిమానా తప్పదు. సోషల్ మీడియాలో అనుచిత పోస్ట్ లు పెట్టడం, ఇతరుల ఆత్మగౌరవాన్ని, మనోభావాలను, సమాజంలో వ్యక్తిగత గౌరవాన్ని కించపరిచేలా సమాచార, చిత్రాలు, వీడియోలు ప్రచారం చేస్తే అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని అన్నారు, ఇప్పటికే ఫిర్యాదులు అందుతున్నాయి, సుమోటోగా కేసులు నమోదు చేస్తాం అని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు కమాండ్ కంట్రోల్ సెంటర్, ఐటి సెల్, సైబర్ సెక్యూరిటీ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ యూనిట్లను బలోపేతం చేశాం అన్నారు. ప్రతి సామాజిక మాధ్యమాలపై జిల్లా పోలీస్ శాఖ నిఘా పటిష్టం చేసినది అన్నారు. దీనికోసం పరిజ్ఞానం ఉన్న సిబ్బందిని కేటాయించామని తెలిపినారు.

### మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్స్ అందుకున్న ఇన్స్పెక్టర్ లు శివకుమార్, వెంకటయ్య.


సూర్యాపేటపేట పట్టణ సాయి సంతోషి జ్యువెలరీ గోల్డ్ షాప్ దొంగతనం కేసులో బంగారం రికవరీ చేయడంలో బాగా పనిచేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య లకు అత్యుత్తమ మెడిటోరియస్ సర్వీస్ రివార్డ్ అందించడం జరిగినది. కేసుల నిర్వహణ త్వరగా కేసుల పరిశోధన చేసినందుకు గను కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, నేరెడుచర్ల ఎస్సై రవీందర్, , చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి లకు రికార్డ్స్ అందించారు. నేరేడుచర్ల పోక్సో కేసులో నేస్తుడికి 20.సం.రాల శిక్షపడమంలో బాగా పని చేసిన నేరేడుచర్ల ఎస్సై రవీందర్, కోర్టు లైజన్ ఆఫీసర్ హెచ్ సి శ్రీకాంత్, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లకు రివార్డ్ అందించారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్న కుమార్, శ్రీధర్ రెడ్డి, టి సి ఆర్ బి డి ఎస్ పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డి సి ఆర్ బి ఇనస్పెక్టర్ హారిబాబు, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్ర స్కూల్ లో ఘనంగా ముందస్తు బతుకమ్మ, దసరా సంబరాలు





**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట**
తెలంగాణలో బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించే పెద్ద పండుగ అని శాస్త్ర స్కూల్ చైర్మన్ మైనం చంద్రశేఖర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని రాయన్ గూడెం, శ్రీ శ్రీ నగర్, శాస్త్ర పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. అనాదిగా వస్తున్న సంస్కృతిని పరిరక్షించుకుని భవిష్యత్ తరాలకు అందజేయాలన్నారు. బతుకమ్మను లక్ష్మీదేవిగా, పార్వతి దేవి అంశగా శ్రీచక్రశోభితగా తమ ఇంటి ముత్తయిదుగా భావించి ఆరాధిస్తారని అన్నారు. పరమాత్మతోనే కాదు ప్రకృతి తోను మన అనుబంధాన్ని గుర్తుతెచ్చే పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఆదిపరాశక్తిని పూల రూపంలో పూజించే పండుగ ఇది అని అన్నారు. విద్యార్థినులు బతుకమ్మలు తీసుకువచ్చి, సంప్రదాయం ఉట్టి పడేలా పాటలతో బతుకమ్మ ఆడారు. నరకాసురుని దహనం చేశారు. అనంతరం విద్యార్థినిలు తొమ్మిది రకాల వేషధారణతో అందరిని అలరించారు. గెలుపొ ందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్ర మంలో డైరెక్టర్స్ సునీత, కరుణ రావు, పుష్పలత, ప్రిన్సిపాల్ తోట నాగరాజ్, ఇంచార్జ్ మైనంక్రాంతికుమార్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ పరిస్థితి ఉద్రిక్తం




**జయశంకర్ భూపాలపల్లి, సెప్టెంబర్ 20:** జిల్లాలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్గాపరిస్థితులు మారాయి. అక్రమ ఇసుక దందాకు సంబంధించి ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్న పరిస్థితి. ఇసుక దందాపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పరస్పర ఆరోపణలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించి రెండు పార్టీ నేతలు ధర్నాకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భూపాలపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో ఇసుక అక్రమ రవాణా నడుస్తోందని కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, ఆయన భార్య జ్యోతి దిష్టిబొమ్మల దహనానికి హస్తం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. అయితే కాంగ్రెస్ నేతలే ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ దందా చేస్తున్నారని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తూ నిరసనలకు పిలుపునిచ్చారు. విషయం తెలిసిన పోలీసులు పరిస్థితిని అదుపు చేసేందుకు యత్నిస్తున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఇరు పార్టీలకు చెందిన నేతలను గృహనిర్బంధం చేశారు. టేకుమట్ల, మొగుళ్ళపల్లి, భూపాలపల్లి మండలాల వ్యాప్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్టులు చేశారు. భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నేతలు దహనం చేశారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు.

# చిన్నోళ్లను అనవసరంగా టార్గెట్ చేయకండి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వసూల్ రాజా సీఎం అయితే అధికారులందరూ సుద్దపూసలైతరా..? అని ప్రశ్నించారు. ఇంతవరకు ఏసీబీ అధికారులు ఒక్క అవినీతి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్లను ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ముట్టుకోలేదు.. ఎందుకని అని ఆర్ఎస్పీ నిలదీశారు. ఎవరినైనా జైలుకు పంపించాలన్నా వాళ్లు బరాబర్ బహుజనులై ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఐపీఎస్ ఎన్ సంజయ్ ఐపీఎస్ పీవీ సునీల్ కుమార్ ని కూడా జైలుకు పంపించాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఆయన మీద ఎలాంటి ఆధారాలు దొరకలేదు కావున వేరే తుఫైల్ కేసులో ఇరికించాలని చూస్తున్నారు. ఇప్పటికే ఆయన సస్పెన్షన్లో ఉన్నారని ఆర్ఎస్పీ తెలిపారు .నాలుగు నెలల్లోనే రూ. 50 కోట్లు మింగిన అగ్ర సివిల్ తిమింగలాలను వదిలేసి పాపం ఆ చిన్న హైదరాబాద్ విద్యుత్ ఇంజినీర్ అంబేద్కర్ను మొన్న జైలుకు పంపారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చెప్పిండని మొన్న గొర్రెల స్కాం అని డైరెక్టర్ డా. రాంచందర్ నాయక్ (%ూ%) ని ఏసీబీ అధికారులు 65 రోజులు జైల్లో పెట్టారు. ఆయన ఇంట్ల ఒక్క పైసా కూడా దొరకలేదు. కేసీఆర్ మీద కోపంతో భూక్యా హరిరాం(%ూ%) సీఈని కూడా 60 రోజులు జైల్లో పెట్టారని తెలిపారు. హైదరాబాద్ సీసీఎస్లో ఒక పెద్ద రియల్ స్కాంను పరిశోధిస్తున్న ఒక నిజాయితీ ఏసీపీని రేవంత్ రెడ్డి అంతర్గత కోటరీలో ఉన్న ఒక మాజీ కానిస్టేబుల్ వార్నింగ్ ఇచ్చి మరీ ఏసీబీ కేసు పెట్టి జైలుకు పంపించారు. ఇదంతా కాదు గాని సీఎం కోటరీలో ఉన్న ఒక అధికారి హెచ్ఎండీఏ, ట్రిపుల్ ఆర్ పరిధిలో వేల కోట్ల ఆర్ఆర్ ట్యాక్స్ అంతా తనే వసూలు చేస్తున్నడంట. ఆయనపై ఒక కన్నేసి మీ పారదర్శకత–నిజాయితీ ని నిరూపించుకోండి అని ఏసీబీకి సూచించారు. చిన్నోళ్లను అనవసరంగా టార్గెట్ చేయకండి అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. గౌరవ న్యాయస్థానాలు పై విషయాలను గమనించాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మనవి చేశారు. .

# సైబర్క్రైమ్ పోలీసుల సంచలన ఆపరేషన్




**హైదరాబాద్ :** ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ పేరుతో దేశవ్యాప్తంగా అమాయకులను మోసం చేస్తున్న భారీ సైబర్ నేరగాళ్ల నెట్వర్క్ను హైదరాబాద్ సైబర్క్రైమ్ పోలీసులు కూలదోసారు. పక్కా ప్రణాళికతో.. ప్రాణాలకు తెగించి చేసిన ఆపరేషన్లో 14 రాష్ట్రాల్లో ఒకేసారి సోదాలు నిర్వహించి 61 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో నేరాలకు ఉపయోగించిన వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో మొబైల్ ఫోన్లు, చెక్బుక్స్, ఏటీఎం కార్డులు ఉన్నాయి. ఈ ఆపరేషన్ ద్వారా సైబర్ పోలీసులు.. బాధితులకు కొత్త హోప్ ఇచ్చారు. ఈ గ్యాంగ్ ప్రధానంగా ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ ఆఫర్ల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని పోలీసులు చెబుతున్నారు. సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్ ద్వారా ఆకర్షించే ప్రకటనలు చేసి బాధితులను ఉచ్చులోకి దింపుతున్నారు. మొదట చిన్న మొత్తాన్ని పెట్టుబడి పెడితే మంచి లాభాలు వస్తాయని నమ్మించి, ఆపై పెద్ద మొత్తంలో డబ్బు పెట్టించేలా ప్రలోభపెడుతున్నారు. అంతలోనే సైట్ లేదా యాప్ను మూసివేసి పారిపోతున్నారు. ఈ గ్యాంగ్ నుంచి ఇప్పటికే వసూలైన మొత్తాన్ని తిరిగి అందజేయడానికి పోలీసులు చర్యలు ప్రారంభించారు. ఈ ఆపరేషన్లో భాగంగా బాధితుల ఖాతాల్లోకి 1.01 కోట్లు జమ చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇది ఇప్పటివరకు సైబర్ మోసాల కేసుల్లో తిరిగి ఇచ్చిన డబ్బులో భారీ మొత్తం కావడం గమనార్హం. ఈ సందర్భంగా సైబర్ పోలీసు అధికారులు ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. అధిక లాభాలు వస్తాయని చెప్పి ఆన్లైన్ ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకూడదని సూచించారు. తెలియని లింక్స్, యాప్స్లో డబ్బు పెట్టడం మోసపోవడానికి దారితీస్తుందన్నారు. ఎలాంటి సందేహాలు ఉంటే సైబర్ హెల్ప్లైన్ 1930 లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ నేరాల రూపం కూడా మారుతోందని అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ విభాగం ఈ ఆపరేషన్తో మరోసారి తన శక్తిని నిరూపించుకుంది.

# చర్లపల్లిలో మిస్టరీ డెత్ కలకలం గోనె సంచిలో మహిళ మృతదేహం




**హైదరాబాద్:** నగరంలోని చర్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మిస్టరీ మరణం కలకలం రేపుతోంది. చర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో గోనె సంచిలో ఉన్న ఒక మహిళ మృతదేహం వెలుగు చూసింది. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారిందిచర్లపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న పాత గోడ వద్ద అనుమానాస్పదంగా గోనె సంచి కనిపించగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకుని సంచిని తెరిచి చూడగా అందులో ఒక మహిళ మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సీఆర్పీ, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో హత్య చేసిన వారి కోసం ఆధారాలు సేకరిస్తున్నారు.

## మా ప్రాంతం పరిశ్రమలకు అనుకూలం



**పుట్టపర్తి(అనంతపురం):** పరిశ్రమల ఏర్పాటుకు శ్రీసత్యసాయి జిల్లా అనుకూలమైన ప్రాంతమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి అసెంబ్లీలో వెల్లడించారు. సభలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి పుష్కలంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కప్పలబండ ఇండస్ట్రియల్ పార్కులో ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారు? ఎంతమందికి అనుమతులు ఇచ్చారు? ఎంత భూమి మిగిలి ఉందో సంబంధితశాఖామంత్రి తెలపాలని ఎమ్మెల్యే కోరారు.పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు మహిళలకు ఎలాంటి రాయితీలు కల్పించే అవకాశం ఉందని ఎమ్మెల్యే ప్రశ్నించారు. 2008–2009లో అమడగూరు ప్రాంతంలో రూ.లక్ష కోట్లతో 60 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేవిధంగా సైన్సుసిటీ ఏర్పాటు చేస్తామని 402 ఎకరాలు భూమిని అప్పటి ప్రభుత్వం సేకరించిందన్నారు.ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఈప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి, పరిశ్రమలశాఖామంత్రిని ఎమ్మెల్యే కోరారు. జిల్లా బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి దగ్గరగా ఉండటంతో పాటు భూముల లభ్యత, ధర చౌకగా ఉన్నట్లు వివరించారు. ఇన్ని అనుకూలతలు ఉన్న శ్రీసత్యసాయి జిల్లాలో పరిశ్రమలు ఏమైనా స్థాపించే అవకాశాలుఉన్నాయా అని సంబంధిత మంత్రిని ప్రశ్నించారు.

## అక్టోబరు 2న రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంత



**విశాఖపట్నం:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేది వరకు నగరంలో సేవా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సేవా పక్షోత్సవాలలో భాగంగా.. ప్రధాని పేరు మీద వివిధ కార్యక్రమాలను బీజేపీ నాయకులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో (శనివారం) బీజేపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.ప్రధాని నరేంద్ర మోదీ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీలో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు మాధవ్ తెలిపారు. ఇందులో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు. యువత, బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారని పేర్కొన్నారు. బ్లడ్ డొనేషన్ చేసిన వారికి మాధవ్ అభినందనలు తెలిపారు.అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఖాదీ సంతను నిర్వహి స్తున్నట్లు మాధవ్ తెలిపారు. ఖాదీ సంత ద్వారా స్వదేశీ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులను, వృత్తులను కాపాడుకోవాలన్నారు. ఖాదీ సంత ద్వారా గాంధీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళతామని ఉద్ఘాటించారు. ఖాదీ వస్త్రాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ఘనత మహాత్మా గాంధీదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరికీ పని కల్పించా లన్నదే గాంధీ లక్ష్యమన్నారు. ఈ క్రమంలో గ్రామ స్వరాజ్యమే నినాదం కావాలని మాధవ్ పిలుపునిచ్చారు.

## చలో మెడికల్ కాలేజ్ పోలీసుల వైఖరి



**కృష్ణా జిల్లా,సెప్టెంబర్ 20:** వైసీపీ చేపట్టిన చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమంలో పోలీసుల వైఖరి పట్ల మాజీ మంత్రి పేర్నినాని స్పందించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ చర్యలు స్వాగతిస్తున్నామన్నారు. రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్పీ అందరి విషయంలో ఒకేలా చట్టాన్ని అమలు అయ్యేలా చూడాలని అన్నారు. రాష్ట్ర చరిత్ర లో ఎక్కడా లేని విధంగా 400 మందిపై కేసు నమోదు చేయడం.. ఆ కేసులో 10 సంవత్సరాల శిక్షకు సంబంధించిన సెక్షన్ కూడా వేసి బెయిల్ రాకుండా మీరు చేసే ప్రయత్నం ఎక్కడా చూడలేదని విమర్శించారు. లోపలికి పంపితే గర్వంగా వెళ్తామని తామేమీ హత్యలు చేసి వెళ్లడంలేదన్నారు.ప్రజల పక్షాన్న నిలిచి పోరాడుతూ ఆ క్రమంలో వెళ్లడంతో తప్పు లేదని మాజీ మంత్రి చెప్పుకొచ్చారు. అయినా 365 రోజుకు ఎక్కడా లేని విధంగా ఆర్టికల్ 30 పెట్టడం చూస్తుంటే దారుణంగా ఉందని వ్యాఖ్యలు చేశారు. 'మీపై డీజీపీ, హోమ్ మినిస్టర్ ఒత్తిడి చేసి ఉండొచ్చు, ప్రతిపక్షాల నోరు ఎత్తనివ్వకుండా చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటు. మచిలీపట్నంలోని జనసేన, టీడీపీలోని కొందరు గుండాలు , రౌడీలు చట్టాని అతిక్రమిస్తున్నారు. వారిపై కూడా ఇలాగే చర్యలు తీసుకోండి. పాత ఎస్పీలా కాకుండా కూటమి ప్రభుత్వానికి ఏకంపక్షంగా వ్యవహరిస్తున్న ఆయా పోలీస్ అధికారులను సైతం గుర్తించండి' అంటూ మాజీ మంత్రి పేర్నినాని పేర్కొన్నారుల

## పరకామణిలో భారీ చోరీ చేసిన సంచలనం వైసీపీ నేతలు దోచుకుని



**తిరుపతి:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరిధిలోని పరకామణి విభాగంలో జరిగిన భారీ చోరీపై టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఒక వీడియోను విడుదల చేసిన ఆయన, పరకామణిలో రవికుమార్ అనే వ్యక్తి దోచుకున్న దృశ్యాలు అందులో ఉన్నాయని తెలిపారు. దొంగతనానికి వైసీపీ నాయకులు, అధికారుల సహకారం ఉన్నట్లు భానుప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు.100 కోట్లు దోచుకున్నారువైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ దొంగతనాలు జరిగినాయని, ఒక్కటీటీడీలోనే రూ.100 కోట్ల వరకు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. ఈ కేసులో కీలకంగా ఉన్న ఓ అధికారి అప్రూవర్‌గా మారనున్నారని, త్వరలోనే అసలైన దోషుల పేర్లు బయటకు వస్తాయని భానుప్రకాష్ తెలిపారు. టీటీడీ వ్యవహారాల్లోని అవినీతిపై మరింత దర్యాప్తు జరగవలసిన అవసరం ఉందని భావిస్తున్నారు.పరకామణిలో దొంగతనంపై హైకోర్టు సీరియస్ అయ్యిందని, దొంగతనం కేసును హైకోర్టు అప్పగించిందని టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి తెలిపారు. రవికుమార్‌కు ప్రాణహాని ఉందని వ్యాఖ్యానించారు. సీఐడీ విచారణ జరిగితే సంచలన విషయాలు బయటికొస్తాయన్నారు. పరకామణిలో రవికుమార్ దోచుకుంటే వైసీపీ నేతలు, అధికారులు ఆ సొమ్మును పంచుకున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. కోట్లాది రూపాయలను రియల్ ఎస్టేట్‌లో పెట్టారన్నారు. అప్పట్లో టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి ఉన్నారని, చోరీ అంశంపై భూమన సమాధానం చెప్పాలని భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## రైతులకు అండగా నిలవాలన్నదే సీఎం చంద్రబాబు ఉద్దేశం




**కర్నూలు:** ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున నగదు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి టి.జి. భరత్ సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఉల్లి రైతుల కష్టాలపై సీఎం చంద్రబాబు మొదటి నుంచే సమీక్షిస్తూ తగిన నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అధిక వర్షాలు, ధరల పతనం కారణంగా నష్టపోతున్న రైతులకు ఇది ఊరటనిచ్చే విషయం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు ఎప్పుడూ ముందుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా రైతులకు అండగా నిలవాలన్నదే సీఎం ఉద్దేశమని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఏ రైతుకు నష్టం జరగదని భరోసా ఇచ్చారు.ఉల్లి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులకు కన్నీళ్లు ఆగడం లేదు. కూలి, రవాణా ఖర్చులు పెనుభారంగా మారాయి. ఉల్లి పంట కోసి మార్కెట్‌కు తరలిద్దామంటే గిట్టుబాటు కావడం లేదని కొందరు రైతులు పొలంలోనే వదిలేస్తున్నారు. మరికొందరు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాకు రూ.1,200 అయినా చేతికి వస్తుందన్న ఆశతో పంటను యార్డు వరకు తీసుకెళ్తున్నారు. అయినా అక్కడ నిల్వ చేసేందుకు చోటు లేదు. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలోకి వెళ్లిపోయారు. వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఈ తరుణంలో ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50,000 చొప్పున నగదు సాయం అందించాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో ఉల్లి రైతుల ముఖాల్లో సంతోషం వెల్లివిరిసింది. జై తెలుగు దేశం.. జై చంద్రబాబు అంటూ.. హర్షధ్వానాలు చేశారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ముగిసిన సిట్ సోదాలు కీలక డాక్యుమెంట్లు స్వాధీనం



**అమరావతి:** ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు సోదాలు ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్, చెన్నైలో చేపట్టిన సోదాలు ముగిసినట్లు అధికారులు ప్రకటించారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పెద్దనాన్న కుమారుడు వైఎస్ అనిల్ రెడ్డి కార్యాలయాల్లో సమారు 7 గంటల పాటు సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. హైదరాబాద్, కొండాపూర్‌లోని వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలో సోదాలు చేసి.. హార్డ్ డిస్కులు, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే.. అనిల్ రెడ్డికి సంబంధించి చెన్నైలో 9 ప్రాంతాల్లో నిర్వహించిన సోదాలు కూడా ముగిసినట్లు అధికారులు వివరించారు.ఈ సోదాల్లో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని సిట్ అధికారులు తెలిపారు. మద్యం ముడుపులను విదేశాలకు తరలించేందుకు కంపెనీలను వాడుకున్నట్లు గుర్తించారు. ఈ సోదాలతో మరికొన్ని ఆధారాలు సేకరించినట్లు చెప్పారు. ఇటీవలే పలు కంపెనీల నుంచి డైరెక్టర్‌గా వైఎస్ అనిల్ రెడ్డి వైదొలిగినట్లు వెల్లడించారు. డైరెక్టర్‌గా అనిల్ రెడ్డి వైదొలగడానికి కారణాలపై సిట్ అధికారులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. కాగా, లిక్కర్ స్కామ్‌లో జగన్‌కు అత్యంత సన్నిహితులు, ఆయన ఆర్థిక వ్యవహారాలన్నీ చక్కబెట్టేవారి పేర్లు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో.. హైదరాబాద్, విశాఖపట్నంలో సునీల్ రెడ్డి కంపెనీలపై నిర్వహించిన సోదాల్లో వైఎస్ అనిల్ రెడ్డి కంపెనీలకు నగదు బదిలీ అయినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమాచారం ఆధారంగానే సిట్ బృందాలు చెన్నై, హైదరాబాద్‌లో అనిల్ రెడ్డి నివాసాలు, కంపెనీలపై సోదాలు చేపట్టింది. చెన్నైలోని ఆల్వార్ పేట, విజిపి లేఅవుట్‌లోని అనిల్ రెడ్డి నివాసాలపై కూడా దాడులు నిర్వహించాయి సిట్ బృందాలు. మద్యం ముడుపులను బ్లాక్‌ను వైట్‌గా మార్చుకునేందుకు ఈ కంపెనీల ద్వారా విదేశాల్లోని షెల్ కంపెనీలకు పంపారని సిట్ భావిస్తోంది.ఈ కేసు ఉత్కంఠను రేకెత్తిస్తోంది.ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో సిట్ అధికారులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఈ మేరకు వైఎస్ అనిల్ రెడ్డికి చెందిన కంపెనీలు, ఇళ్లల్లో సిట్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆయనకు చెందిన 8 కంపెనీలు, రెండు ఇళ్లల్లో ఏక కాలంలో సోదాలు చేసినట్లు చెప్పారు. చెన్నై, హైదరాబాద్‌లో ఏక కాలంలో సోదాలు కొనసాగినట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో.. సోదాలు ముగిసినట్లు అధికారులు వెల్లడించారు.

## గత వైసీపీ పాలకులు జీజీహెచ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారు



**గుంటూరు:** గత వైసీపీ పాలనలో జీజీహెచ్ వ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. నగరంలో ఏ రోడ్లు చూసిన గుంతలుగా ఉండేదని విమర్శించారు. ఎక్కడ చూసినా.. ఏదో ఒక సమస్య ఉన్న నగరాన్ని ఏడాది క్రితం తమకు అప్పగించారని తెలిపారు. నగరంలో ఉన్న సమస్యలు పరిష్కరించాడనికి ఏడాది సమయం పట్టిందని పేర్కొన్నారు. ఈ మేరకు (శనివారం) ఆయన మీడియాతో మాట్లాడారు..గుంటూరు నగరం అభివృద్ధికి పంచ సూత్రాలు పెట్టుకొని పాలన అందిస్తున్నామని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని తెలిపారు. జీజీహెచ్‌లో 8 లిఫ్టులు ఉంటే 5 పని చేసేవికావని గుర్తు చేశారు. గత వైసీపీ హయాంలో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండే వారు కాదని మండిపడ్డారు. సిటీ స్కాన్‌లు పని చేసేవి కావు, రక్త పరీక్షలు బయటకు రాసేవారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే జీజీహెచ్‌లో మెరుగైన సేవలు అందిస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు.గత వైసీపీ అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించిందని పెమ్మసాని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య కళాశాలలపై వైసీపీ చేస్తున్న విష ప్రచారంపై మండిపడ్డారు. దీన స్థితులో ఉన్న కళాశాలలు, ఆస్పత్రులను పట్టించుకోని మాజీ సీఎం జగన్... 17 మెడికల్ కళాశాలలు కట్టించాడంటే నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఆరోపించారు. ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేయడం, మభ్య పెట్టడం జగన్‌కు పరిపాటే అని విమర్శించారు. మెడికల్ కళాశాలలు అంటే నాలుగు గోడలు కట్టి వదిలేయడం కాదు. ఒక్కో కాలేజీ నిర్మించాలంటే కనీసం రూ.500 కోట్లు కావాలి. వాటికి జగన్ ప్రభుత్వంలో ఎంత నిధులు కేటాయించారో చెప్పాలని పెమ్మసాని డిమాండ్ చేవారు.

## ఆ సీట్లు అమ్ముకున్నది మీరా మేమా. జగన్‌పై నజీర్ మండిపాటు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 20:** ప్రజాస్వామ్యాన్ని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూని చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీలపై వైసీపీ వాళ్ళు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్టీఆర్ హయాం నుంచి నేటి వరకు 28 మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. గడిచిన ఐదేళ్ళ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నది శుద్ధ అబద్ధమని స్పష్టం చేశారు. వారి హయాంలో తీసుకు వచ్చినవి 5 మెడికల్ కాలేజీలు మాత్రమే అని... అవి కూడా 30 శాతం మాత్రమే నిర్మాణం చేపట్టారని వెల్లడించారు. వాటిలో ఎటువంటి టీచింగ్ కానీ, నాన్ టీచింగ్ కానీ కనీస సౌకర్యాలు కల్పించ లేదని వ్యాఖ్యలు చేశారు.ఏ ఏ జీవోల ద్వారా మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టారో ప్రజలకు తెలియచేయాలని డిమాండ్ చేశారు. మెరిట్ విద్యార్థులు 15000 రూపాయల కట్టి చదువుకునే మెడికల్ సీట్లను లక్షలలో అమ్ముకున్నది జగన్ అంటూ నజీర్ ఫైర్ అయ్యారు. మెడికల్ సీట్లు అమ్ముకున్నది.. మీరా మేమా జగన్ అంటూ ప్రశ్నించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కొన్ని వేల మందిని ఆదుకుంటున్నది టీడీపీ పార్టీ అని వెల్లడించారు. 'నీ పేరు మీద ఒక్క ట్రస్ట్ అయినా ఉందా.. ఒకరికి అయినా నీ జీవితంలో సహాయపడ్డావా... వైద్య వృత్తి వ్యవస్థనే నాశనం చేశావ్. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడు.. నీకు, నీ నాయకత్వానికి సబ్జెక్ట్ లేదు' అంటూ ఫైర్ అయ్యారు. పేదల పక్షపాతి చంద్రబాబు అని స్పష్టం చేశారు. పేద మెడికల్ విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసింది జగన్ అని.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను అమ్మేసినవాడు మాజీ సీఎం జగన్ అంటూ మహమ్మద్ నజీర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## పీపీపీ విధానంపై చర్చకు రా జగన్‌కు మంత్రి సత్యకుమార్ స్ట్రాంగ్ సవాల్




**అమరావతి, సెప్టెంబరు 20 :** పీపీపీ విధానంపై చర్చకు రావాలనే తన ప్రతిపాదనకు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంతవరకూ ఎందుకు స్పందించలేదని ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజలను తప్పుదోవ పట్టించాలని అహర్నిశలూ అనేక వ్యయప్రయాసలకు పాటుపడుతున్న జగన్ ఇకనైనా చర్చకు రావాలని ఛాలెంజ్ చేశారు. అందరినీ కొంతకాలం జగన్ మోసగించొచ్చు కానీ పూర్తి కాలం మోసగించలేరని మండిపడ్డారు. (శనివారం) అమరావతి వేదికగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారుపీపీపీ విధానంలో కొన్ని వైద్య కళాశాలల అభివృద్ధి, నిర్వహణపై తన వాదనకు వైసీపీలోనే మద్దతు లేదని జగన్ గ్రహించినందుకు అభినందనలు చెబుతున్నట్లు తెలిపారు. జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నిన్న (శుక్రవారం) చేపట్టిన నిరసన కార్యక్రమాల వైఫల్యం ద్వారా ఈ మేరకు ఆయనకు జ్ఞానోదయం కలగడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డి వాదనను సమర్థించకపోవడంతో నిరసన కార్యక్రమం నీరసించిపోయిందని విమర్శించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.పులివెందులలోనూ జగన్ రెడ్డి ఆశించిన మేరకు మద్దతు లేకపోవడం ఆయన వాదనలోని డొల్లతనాన్ని బహిర్గతం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కాలేజీల్లో వార్షిక ఫీజును రూ.12 లక్షలు, రూ.20 లక్షలుగా పెంచి రాజకీయ దురుద్దేశంతో నేడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఈ మేరకు ఆయనకు జ్ఞానోదయం కలగడం మంచి పరిణామమని చెప్పుకొచ్చారు. మంత్రి పెమ్మసాని తెలిపారు. జీజీహెచ్‌లో 8 లిఫ్టులు ఉంటే 5 పని చేసేవికావని గుర్తు చేశారు. గత వైసీపీ హయాంలో సమయానికి వైద్యులు అందుబాటులో ఉండే వారు కాదని మండిపడ్డారు. సిటీ స్కాన్‌లు పని చేసేవి కావు, రక్త పరీక్షలు బయటకు రాసేవారని విమర్శించారు. కూటమి తన పార్టీ నాయకులు, కార్యకర్తలే జగన్ రెడ్డి వాదనను సమర్థించకపోవడంతో నిరసన కార్యక్రమం నీరసించిపోయిందని విమర్శించారు మంత్రి సత్యకుమార్ యాదవ్.పులివెందులలోనూ జగన్ రెడ్డి ఆశించిన మేరకు ఇలాంటి చర్యలు జగన్ ద్వంద ప్రమాణా లకు అద్దం పడుతున్నారని ఆగ్రహించారు. జగన్ ఆలోచనలు ఏపీ ప్రజలు అర్థం చేసుకోవడంతో వారి నిరసన కార్యక్రమం ఫ్లాప్ అయ్యిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎద్దేవా చేశారు.

TO-DAY TELANGANA
టుడే తెలంగాణ

# మోదీ బలహీన ప్రధాని హెచ్-1బి వీసాలపై రాహుల్ గాంధీ.




**న్యూఢిల్లీ:** హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు. 'మోదీ బలహీన ప్రధాని. మళ్లీ ఇదే మాట చెబుతున్నా' అని రాహుల్ తాజా ట్వీట్‌లో విమర్శించారు. రాహుల్ అభిప్రాయాన్నే కాంగ్రెస్ నేత పవన్ ఖేరా వ్యక్తం చేశారు. ట్రంప్ కుట్రలపై రాహుల్ 2017లోనే హెచ్చరించారని, ఇవాళ యావద్దేశం ప్రధాని మోదీని ప్రశ్నిస్తోందని అన్నారు. 'ఇదేమీ కొత్త పరిణామం కాదు. 2017 జూలై 5న ఇలాంటి కుట్ర జరుగుతోందని మోదీని రాహుల్ హెచ్చరించారు. ఏదైనా చేయాలని సూచించారు. కానీ మోదీ బలహీన ప్రధాని. అప్పుడు ఏమీ చేయలేదు. ఇప్పుడు కూడా అంతే. దీని ఫలితం చూడ బోతున్నాం. లక్షలాది మంది దేశ యువత నష్టపోనున్నారు. ట్రంప్ ప్రతిరోజూ అవమానిస్తూనే ఉన్నారు. కానీ మోదీ సైలెంట్‌గా ఉండిపోతున్నారు. ట్రంప్ లయర్ అని పార్లమెంటులో చెప్పాలని మోదీకి రాహుల్ ఒక అవకాశం ఇచ్చారు. ఆయన ఆ మాట చెప్పి ఉంటే యావద్దేశం ఆయన వెనుకే ఉండేది. ఇవాళ యావద్దేశం మోదీని ప్రశ్నిస్తోంది' అని పవన్ ఖేరా అన్నారు.ఒక పద్ధతి ప్రకారమే జరుగుతోంది. .భారతదేశంపై ఒక పద్ధతి ప్రకారం అమెరికా పట్టు బిగిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత మనీష్ తివారీ ఆరోపించారు. హెచ్-1బి వీసాపై ఇప్పుడు జరుగుతున్నది యాదృచ్ఛికం కాదని అన్నారు. వరుస పరిణామాలను గమనిస్తే.. పాకిస్థాన్ ప్రేరేపణతోనే యూఎస్ ముందుగానే కాల్పుల విరమణ ప్రకటన చేసిందని అన్నారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్‌కు వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చారని, ఆ తర్వాత భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారని పేర్కొన్నారు. యూఎస్ ఆశీర్వాదం లేకుండా సౌదీ-పాకిస్థాన్ రక్షణ భాగస్వామ్యం కుదిరే అవకాశం ఎంతమాత్రం లేదని తివారీ అన్నారు. ఒక పద్ధతి ప్రకారం భారత్‌తో అమెరికా కయ్యానికి కాలుదువ్వుతోందని పేర్కొన్నారు.

# రేషన్ తొలగింపు ప్రయత్నం దారుణం





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** చండీగఢ్‌లో (ఆదివారం) నుంచి ఐదు రోజుల పాటు సీపీఐ జాతీయ మహా సభలు జరగనున్నాయి. దాదాపు 750 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై జాతీయ మహా సభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయిస్తామని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐలో 75 ఏళ్ల వయోపరిమితి అమలుపై సీపీఐ మహాసభల్లో చర్చిస్తామని చెప్పారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో అవినీతి, నిరుద్యోగం పెరిగి యువత తిరగబడ్డారన్నారు.కేంద్రం అన్ని వ్యవస్థలను కంట్రోల్ చేస్తోందన్నారు. సెబీ అదానీ గ్రూప్‌కు క్లీన్ చిట్ ఇచ్చిందని.. అండమాన్ నికోబర్ దీవులను అదానికి అప్పగించారన్నారు. అదానికి మద్దతుగా మోడీ నిలుస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. అదానికి వచ్చే ఆదాయం... సగటుగా వచ్చే ఆదాయం పోల్చి తలసరి ఆదాయం లెక్కగడతారా అని ప్రశ్నించారు. సెల్ ఫోన్లు, కార్లు పెరిగాయని రేషన్ బియ్యం తినేవారు లేరని రేషన్ కార్డులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.రేషన్ బియ్యం అమ్మేవారిని పట్టుకోకుండా రేషన్ కార్డులు తొలగించాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో కాకినాడలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారని అన్నారు. ఫుట్ పాత్‌పై పడుకునే వాడు కూడా సెల్ ఫోన్ వాడుతున్నారని తెలిపారు. ఫోన్ వాడినంత మాత్రాన పేదరికం లేనట్లా అంటూ నారాయణ ప్రశ్నించారు.

# రాంచీలో కోసం బాంబులు తయారు చేసిన విద్యార్థి



**జార?ండ్, సెప్టెంబర్ 20 :** రాంచీ నగరంలోని ఒక హెూటల్ రూమ్‌లో, ఉగ్రవాదుల కోసం బాంబులు తయారు చేస్తూ ఒక విద్యార్థి పట్టుబడ్డాడు. ఇది స్థానికంగా సంచలనం రేకెత్తించింది. పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పుకుంటూ అష్హార్ డానిష్ అనే యువకుడు, రాంచీలోని ఇస్లామ్‌నగర్ ప్రాంతంలోని తబారక్ లాడ్జ్ హెూటల్ రూమ్ నంబర్ 15లో ఈ దుశ్చర్యలకు పాల్పడ్డాడు. ఈ రూమ్‌ను బాంబు తయారీకి మాత్రమే కాకుండా, ఉగ్రవాదుల నియామక కేంద్రంగా కూడా ఉపయోగించాడు.ఢిల్లీ పోలీసులు అఫ్తాబ్ ఖురేషీని అరెస్ట్ చేసిన తర్వాత ఈ ఆపరేషన్ గురించి బయటపడింది. అఫ్తాబ్ గురించి వచ్చిన సమాచారంతో జార?ండ్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్‌తో కలిసి రైడ్‌లు నిర్వహించి, ఢిల్లీ పోలీసులు డానిష్‌ను పట్టుకున్నారు. రూమ్‌లో గన్‌పౌడర్, బాంబులు, పొటాషియం నైట్రేట్ (ఎరువుల్లో ఉండే రసాయనం), , యాసిటోన్ పెరాక్సైడ్ (సాతాన్ తల్లి అని పిలుస్తారు) వంటి పేలుడు పదార్థాలు, స్వంతంగా తయారు చేసిన ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. సబర్నరేఖ నదిలో ఈ బాంబులను పరీక్షించి, పేల్చినట్లు కూడా పోలీసులు తెలిపారు.డానిష్‌ను పాకిస్తాన్ హ్యాండ్లర్ సోషల్ మీడియా ద్వారా రిక్రూట్ చేసి, రాడికలైజ్ చేశాడని పోలీసులు వెల్లడించారు. సిగ్నల్ యాప్‌లో 'ఇంటర్న్ ఇంటర్వ్యూ' లేదా 'బిజినెస్ ఐడియా' వంటి సాధారణ పేర్లతో ఎన్‌క్రిప్టెడ్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి, ఉగ్రవాదుల నియామకం, ఫండ్స్ సేకరణ చేశారు. అమెజాన్ నుంచి కెమికల్స్, తదితరాలు ఆర్డర్ చేసి బాంబులు తయారు చేసేవారు. ఈ సెల్‌లో సుఫియాన్ ఖాన్, మొహమ్మద్ హుజైఫ్ యామన్, క్రమాన్ క్రమాన్ ఖురేషీ వంటి మరో పన్నెండు మంది అరెస్ట్ అయ్యారు. వీరు సీనియర్ నాయకులు, మత స్థలాలపై దాడులు ప్లాన్ చేస్తున్నారని పోలీసులు వెల్లడించారు.ఈ ఘటన భారతదేశంలో నెట్‌వర్క్‌ల ప్రమాదాన్ని, సోషల్ మీడియా ద్వారా రాడికలైజేషన్‌ను ఎత్తిచూపుతోంది. అంతేకాదు, పాకిస్తాన్ సాయంతో అంతర్జాతీ య ఉగ్రవాద నెట్‌వర్క్‌లు భారత్‌లో ఎలా నడుస్తున్నా యో కూడా చెబుతోంది. పోలీసులు దీనికి సంబంధించి మరిన్ని సోదాలు నిర్వహించి ఈ వ్యవస్థని తుదిముట్టించాలని అడుగులు వేస్తున్నారు.

# బుడ్డోడి నమస్కారానికి ప్రధాని మోదీ ప్రతినమస్కారం



**గుజరాత్ :** నమస్కారానికి ప్రతినమస్కారం సంస్కారం అంటారు. అందుకే చాలామంది తమకు నమస్కారం చేసిన వ్యక్తులు వయసులో చిన్నవాళ్లు అయినప్పటికీ వారికి తిరిగి నమస్కారం చేస్తారు. తాజాగా ప్రధాని నరేంద్రమోదీ కూడా తనకు నమస్కారం చేసిన ఓ బుడ్డోడికి ప్రతినమ స్కారం చేసి తన సంస్కారాన్ని చాటుకు న్నారు. గుజరాత్ రాష్ట్రంలోని భావ్‌నగర్ లో శనివారం ఈ ఘటన చోటుచేసుకు ంది.వివరా ల్లోకి వెళ్తే.. ప్రధాని నరేంద్రమోదీ శనివారం గుజరాత్‌లోని భావ్‌నగర్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు జనం భారీ సంఖ్యలో హాజరయ్యారు. రోడ్డు పొడవునా జనం చేతులు ఊపుతూ ప్రధానికి స్వాగతం పలికారు. ప్రధాని వారికి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది.ప్రధాని వాహనం తనను సమీపించగానే రోడ్డుపక్కన జనాల్లో ఉన్న ఓ బుడ్డోడు ఆయనకు హుషారుగా నవ్వుతూ నమస్కారం చేశాడు. అది గమనించిన ప్రధాని మోదీ నవ్వుతూ ఆ బుడ్డోడికి తిరిగి నమస్కారం చేశారు. ప్రధాని వాహనం ముందుకు కదులుతుంటే ప్రధాని తలవెనుకకు తిప్పి మరీ బుడ్డోడికి నమస్కరించడం కనిపించింది. ప్రధాని తిరిగి నమస్కరించడంతో ఆ బుడ్డోడు కూడా ఉబ్బితబ్బిబ్బయ్యాడు.తనకు ప్రధాని మోదీ ప్రతినమస్కారం చేసిన విషయాన్ని ఆ బుడ్డోడు పట్టరాని సంతోషంతో తన తల్లికి చెప్పే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపిస్తోంది. కానీ అతడి తల్లి మాత్రం అతడి సంతోషాన్ని గమనించలేకపోయింది. ఎందుకంటే ఆమె కూడా అప్పటికే సంతోషంగా ఎడమచేయి ఊపుతూ ప్రధానికి స్వాగతం పలుకుతోంది. కుడిచేత్తో మొబైల్ పట్టుకుని పట్టుకుని ప్రధానిని వీడియో తీస్తోంది. కింది వీడియోలో ఆ దృశ్యాలను మీరు కూడా చూడవచ్చు

# ఏపీలో 17, తెలంగాణలో 9 పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు




**న్యూ ఢిల్లీ :** భారత ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసకుంది. ఎన్నికల్లో పోటీ చేయకుండా, యాక్టివ్‌గా లేని రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. ఒకటి కాదు రెండు కాదు.. దేశవ్యాప్తంగా ఏకంగా 474 పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ 474లో రెండు తెలుగు రాష్ట్రాల్లో కలిసి ఏకంగా 26 పార్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి 17, తెలంగాణ నుంచి 9 పార్టీలు ఉన్నాయి. ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయకపోవడంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది.ఆగస్టులో 334 పార్టీలను రద్దు చేయగా.. తాజాగా రద్దు చేసిన 474తో కలిపి మొత్తంగా రెండు నెలల్లో 808 పార్టీలను ఈసీ రద్దు చేసింది. రిజిస్ట్రేషన్ రద్దు అయిన పార్టీలు చాలా కాలంగా ఎన్నికల్లో పాల్గొనడం లేదు. అందుకే వాటిని జాబితా నుంచి తొలగించాలని ఈసీ నిర్ణయించింది. ఆంధ్ర ప్రదేశ్ నుండి ఆల్ ఇండియా లిబరల్ పార్టీ, ఆల్ ఇండియా మంచి పార్టీ, భారత ప్రజా స్పందన పార్టీ, భారతీయ చైతన్య పార్టీ, భారతీయ సధర్మ స్థాపన పార్టీ, గ్రేట్ ఇండియా పార్టీ, జై ఆంధ్రా పార్టీ, జై సమైక్యాంధ్ర పార్టీ, పెదల పార్టీ, పేదరిక నిర్మూలన పార్టీ, రాజకీయ ఎసెన్షియల్ పార్టీ, ప్రజాపాలనా పార్టీ, కచ్చితత్వ పార్టీ, రాయలసీమ పరిరక్షణ సమితి, సమైక్య తెలుగు రాజ్యం, వెనుకబడిన తరగతుల మహిళా రైతుల పార్టీ, వైఎస్ఆర్ బహుజన పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు అయింది.ఇక తెలంగాణలో లోక్ సత్తా పార్టీ రిజిస్ట్రేషన్ కూడా రద్దు అయింది. మాజీ ఐఏఎస్ జయప్రకాశ్ నారాయణ స్థాపించిన లోక్‌సత్తా పార్టీ గతంలో రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించింది. లోక్ సత్తాతో పాటు ఆల్ ఇండియా ఆజాద్ పార్టీ, ఆల్ ఇండియా బిసి ఓబిసి పార్టీ, బిసి భారత్ దేశం పార్టీ, భారత్ లేబర్ ప్రజా పార్టీ, మహాజన మండలి పార్టీ, నవభారత్ నేషనల్ పార్టీ, తెలంగాణ ప్రగతి సమితి వంటి పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసింది ఈసీ. అలాగే మరి కొన్ని నెలల్లో ఎన్నికల జరగనున్న తమిళనాడులో ఏకంగా 42 పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు చేసింది. ఈ రద్దు తర్వాత దేశంలో ఇప్పుడు ఆరు గుర్తింపు పొందిన జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. ఇవి కాకుండా 2,046 రిజిస్టర్ పార్టీలు ఉన్నాయి.

# పెళ్లి విషయంపై గొడవ ప్రియుడ్ని కత్తితో పొడిచి చంపిన మహిళ




**రాంచీ:** ప్రియురాలిని కలిసేందుకు ప్రియుడు ఆమె గ్రామానికి వెళ్లాడు. అయితే పెళ్లి విషయంపై వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో ఆ మహిళ కత్తితో ప్రియుడ్ని పొడిచి హత్య చేసింది. ఈ సమాచారం తెలిసిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. జార?ండ్‌లోని చత్రా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. లతేహార్ జిల్లాలోని ససంగ్ గ్రామానికి చెందిన 34 ఏళ్ల మహ్మమద్ ముంతాజీర్, గురువారం సాయంత్రం చత్రా జిల్లాలోని లామ్టా గ్రామానికి వెళ్లాడు. అక్కడ నివసించే ప్రియురాలైన 24 ఏళ్ల షబ్బు ప్రవీణ్ అలియాస్ నూర్జహాన్‌ను కలిశాడు. ఈ సందర్భంగా పెళ్లి అంశంపై వారిద్దరి మధ్య గొడవ జరిగింది.కాగా, ఆగ్రహించిన నూర్జహాన్ ప్రియుడు ముంతాజీర్‌ను కత్తితో పొడిచింది. తీవ్రంగా గాయపడిన అతడ్ని చికిత్స కోసం చత్రాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అక్కడి వైద్యులు రాంచీలోని రిమ్స్‌కు రిఫర్ చేశారు. ఈ నేపథ్యంలో అక్కడికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మరోవైపు ముంతాజీర్ మరణానికి ముందు అతడి స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. దీని ఆధారంగా అతడ్ని కత్తితో పొడిచిన ప్రియురాలు నూర్జహాన్‌పై కేసు నమోదు చేశారు. హత్యకు ఆమె వినియోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నూర్జహాన్‌ను అరెస్ట్ చేసి తరలించినట్లు వెల్లడించారు.

# హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో ఏం సాధించారు.




న్యూఢిల్లీ: హెచ్-1బి వీసాలకు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయడం హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ శనివారంనాడు స్పందించారు. ట్రంప్ ప్రభుత్వ హెచ్-1బి వీసా సిస్టమ్ దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోందని, ముఖ్యంగా లబ్ధిదారులు గణనీయంగా ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఈ ప్రభావం ఉంటుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. 'హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్' వంటి ఈవెంట్లు నిర్వహించడం ద్వారా ప్రధానమంత్రి ఏం సాధించారని ప్రశ్నించారు.'ట్రంప్‌కు వ్యతిరేకంగా నేను ఫిర్యాదు చేయడం లేదు. ఆయన ఏం చేయాలనుకున్నారో అది చేశారు. నేను ప్రభుత్వాన్నే ప్రశ్నించదలచుకున్నాను. హౌడీ మోడీ, నమస్తే ట్రంప్‌తో మీరు సాధించినదేమిటి? మాడిసన్ స్క్వేర్ గార్డెన్ వద్ద ఎన్ఐఆర్‌లందరినీ రప్పించి మీరు సాధించినదేమిటి?' అని ప్రశ్నించారు. భారత్‌ను వ్యూహాత్మక భాగస్వామిగా అమెరికా భావిస్తున్నట్టు కనిపించడం లేదని అన్నారు.'మోదీకి ట్రంప్ పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడం విదేశాంగ విధానం విజయం కాదు. హెచ్1బి వీసాలకు ఇచ్చిన ముగింపు భారతీయులను లక్ష్యంగా చేసుకున్నదే. ఇండియాతో సంబంధాలను ప్రమాదంలోకి అమెరికా నెట్టేసిందనడానికి, మనకు వ్యూహాత్మకంగా ఏమాత్రం విలువనివ్వడం లేదనడానికి నిదర్శనం. మనం అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్నాం. కానీ మనను వారు తమ భాగస్వాములుగా భావించడం లేదంటే అది మన ప్రభుత్వ వైఫల్యమే' అని ఒవైసీ విశ్లేషించారు.

# బాగ్రామ్ ఎయిర్ బేస్‌పై అమెరికా కన్ను చైనాపై నిఘా కోసం ఎంతకైనా




**అమెరికా :** గత కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అభద్రతా భావంలో పడిపోయారు. మరీ ముఖ్యంగా చైనా విషయంలో ఆయన ఆందోళనకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ట్రంప్ చైనాపై నిఘాకు సిద్ధమయ్యారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని పాత ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకోవడానికి పావులు కదుపుతున్నారు. ఇంతకీ సంగతేంటంటే. ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకోవడానికి ముందు పెద్ద మొత్తంలో అమెరికా సైన్యం ఆఫ్ఘనిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో ఉండేది. అక్కడక్కడా అమెరికా మిలటరీ బేస్‌లు కూడా ఉండేవి.ఆఫ్ఘనిస్తాన్‌లో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్‌లలో బాగ్రామ్ ఎయిర్‌బేస్ ప్రధానమైనదిగా ఉండేది. 3300 ఎకరాల్లో బాగ్రామ్ ఎయిర్‌బేస్ ఉండేది. అప్పట్లో 40 వేల మంది సైనికులతో పాటు సివిలియన్ కాంట్రాక్టర్లు కూడా అక్కడ ఉండేవారు. ఇక్కడి నుంచే తాలిబన్లకు వ్యతిరేకంగా వ్యూహరచన జరిగేది. అయితే, పలు కారణాల వల్ల 2021 జులై నెలలో అమెరికా సైన్యం బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను ఖాళీ చేసింది. దీంతో అది తాలిబన్ల వశం అయింది. తర్వాతి కాలంలో ఆఫ్ఘనిస్తాన్ తాలిబన్ల చేతిలోకి వెళ్లిపోయింది.బాగ్రామ్‌కు అతి దగ్గరగా చైనా న్యూక్లియర్ సైట్..బాగ్రామ్‌కు అతి దగ్గరలో చైనాలోని కాఖ్గర్ ప్రాంతంలో ఓ న్యూక్లియర్ సైట్ ఉన్నట్లు తెలుస్తోంది. బాగ్రామ్ ఎయిర్‌బేస్‌కు కేవలం 700 కిలోమీటర్ల దూరంలోనే ఈ న్యూక్లియర్ సైట్ ఉందని సమాచారం. చైనా న్యూక్లియర్ కార్యకలాపాలపై దృష్టిసారించాలని ట్రంప్ భావించారు. చైనాపై నిఘా పెట్టడానికి కూడా సిద్ధమయ్యారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే వెల్లడించారు. గత గురువారం బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్‌తో కలిసి మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ 'బాగ్రామ్‌లో మళ్లీ పాగా వేయాలని అనుకుంటున్నాము. అక్కడి నుంచి చైనాపై నిఘా ఉంచుతాము' అని పేర్కొన్నారు. అమెరి కాకు చెందిన ఉన్నతాధికారి ఒకరు రాయిటర్స్‌తో ఈ విషయంపై మాట్లాడుతూ.. ' బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకోవడానికి ఎలాంటి ప్లాన్స్ లేవు. బాగ్రామ్ ఎయిర్‌బేస్‌ను స్వాధీనం చేసుకోవటం సాధ్యం అవుతుందని నేను అనుకోవటం లేదు. ఇస్లామిక్ స్టేట్, అల్ ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలనుంచి దాన్ని రక్షించుకోవటం కూడా చాలా కష్టమైన పని. బాగ్రామ్‌ను స్వాధీనం చేసుకోవటానికి, దాన్ని మెయిన్‌టేన్ చేయడానికి వందల సంఖ్యలో మిలటరీ దళాలు అవసరం. దాన్ని పునర్నిర్మించడానికి పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది' అని అన్నారు.

# అర్ధరాత్రి వేళ ఆకాశంలో ప్రకాశవంతమైన కాంతులు



**న్యూఢిల్లీ:** అర్ధరాత్రి వేళ ఆకాశంలో కాంతి పుంజాలు కనిపించాయి. ప్రకాశవంతంగా మండుతున్న గీతలను చూసి జనం ఆశ్చర్యపోయారు. ఉల్కాపాతమా లేక అంతరిక్ష శిథిలాలా? అన్నది అర్థం కాలేదు. ఈ కాంతి వెలుగుల వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున 1.20 గంటల సమయంలో ఆకాశంలో కాంతి పుంజాలు కనిపించాయి. మండుతున్న గీతల మాదిరిగా దూసుకొచ్చాయి. ఆకాశంలో మెల్లగా వెళ్తున్న చిన్న చిన్న లైట్ల మాదిరిగా కొంతసేపు కనువిందు చేశాయి. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, గుర్గావ్ ప్రాంతాల్లో ఇవి కనిపించాయి. నైట్ షిఫ్ట్‌ల తర్వాత ఇళ్లకు వెళ్లే వారు వీటిని చూసి ఆశ్చర్యపోయారు.కాగా, ప్రకాశవంతమైన ఈ కాంతి వెలుగులు ఉల్కాపాతమా లేదా అంతరిక్ష శిథిలాలా అన్నది అర్థం కాలేదు. ఇవి ఉల్కాపాతమని చాలామంది భావించారు. అయితే చైనాకు చెందిన సీజెడ్-3బీ రాకెట్ శకలాలు భూమి వాతావరణంలోకి తిరిగి ప్రవేశించినప్పుడు ఇలా మండినట్లు గ్రోక్ పేర్కొంది. కొందరు వ్యక్తులు తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేసిన ఈ కాంతి పుంజాల వీడియో క్లిప్స్ సోషల్

# డాక్టర్ సుధీర్ కు ఘనంగా సన్మానం





**గురజాల** :గురజాల ప్రభుత్వ ఆసుపత్రి లో సూపర్నెంట్ గా పని చేసి డిప్యూటీ సివిల్ సర్జన్ గా ప్రమోషన్ పై మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లిన డాక్టర్ సుధీర్ కు ఘనంగా సన్మానం జరిగింది. గురజాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, మరియు సిబ్బంది ఆయన ను శాలువ, పుష్ప గుచ్చం మరియు జ్ఞాపిక తో ఆత్మీయ సన్మానం చేశారు. గురజాల ప్రభుత్వ ఆసుపత్రి లో ఆయన చేసిన సేవలు గురించి తోటి వైద్యులు, సిబ్బంది గుర్తు చేయనుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ అందరం ప్రభుత్వ సర్వీస్ లో వున్నప్పుడు మనము తీసుకునే ప్రతీ రూపాయి కి జవాబు దారిగా ప్రజల కు సేవ చేయాలి అని అదే భావనతో తాను పని చేశాను అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆసుపత్రి సూపర్నెంట్ డాక్టర్ ఏడుకొండలు, డాక్టర్ సాయి కర్ణ, డాక్టర్ వాసు, డాక్టర్ వెంకయ్య, డాక్టర్ సురేష్, హెడ్ స్టాఫ్ జయ ఆఫీస్ సిబ్బంది వెంకయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారుద

# ప్రభుత్వ కళాశాలకు ఆర్ ఓ ఆర్ మిషను అందజేశారు

**గురజాల** :గురజాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆరో ఆర్ పాయింట్ మిషన్ ను ఒక వ్యక్తి బహుకరించారు ఆ మిషనరీని గడిపూడి వెంకటేశ్వర్లు అందజేశారు కాలేజీలో 1988.. 90 ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు సంయుక్తంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సురేష్ మరియు లెక్చరర్లు ఎంఈఓ 1 ఆకుల సత్యనారాయణ గ్రూపు సభ్యులు కత్తి చలమరాజు. తవిటి రమేషు. కోటయ్య. మారం రాము. వలి. మొహిద్దిన్ లు తదితరులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు

**జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి**



**పెద్దపల్లి ప్రతినిధి,** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని , ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గంగారం గ్రామ పంచాయతీ ముందు మహాధర్నా

**కార్యదర్శికి వినతిపత్రం**



**పెద్దపల్లి ప్రతినిధి, :** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం వికలాంగుల, వృద్ధుల, వితంతుల, చేయూత పెన్షన్ దారుల పెన్షన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెచాలని విజ్ఞప్తి చేస్తూవికలాంగుల,వృద్ధులు వితంతువులు,చేయూత పెన్షన్ దారుల ఆధ్వర్యంలో వందలాది మందితో గంగారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిం చారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంబాల రాజేందర్, విహెచ్పిఎస్ బైరి రామ్మూర్తి, మేడి మల్లయ్య, విరగోని శంకర్, కుందేళ్ళ లక్ష్మి, రాచకొండ హేమలత, జీడీ పద్మ,పేరుమడ్ల జమన, కనకయ్య, ప్రమీల, కొమురమ్మ, మేడి లక్ష్మి, మరియు గంగారం, ఉశన్నపల్లి గ్రామ చేయూత పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా లో పాల్గొని విజయవంతం చేశారు.

# పార్టీ కార్యాలయంలో నితిన్ పుట్టినరోజు వేడుకలు



**గురజాల :** తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురజాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శని వారం సాయంత్రం యరపతినేని నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా కేకును కట్ చేయడం జరిగి నది ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం స్థానిక ప్రభుత్వాసు పత్రిలో పండ్లు బ్లడ్ బిస్కెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ నేలవల్లి బొలయ్య నవ్వులూరి శ్రీరామ్మూర్తి అడప శ్రీనివాస రావు శరమళ్ళ చిన్నోడు ఆకుల పిచ్చయ్య గుప్తా ఉప్పిడి నరసింహారావు కత్తి ప్రసంగి దావీదు రాంబాబు కొల్ల ఈశ్వర్ పార్టీ అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

**శ్రీ సరస్వతీ విద్యా మందిర్ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు**



**నిజామాబాద్ జిల్లా :** అర్మూర్ పట్టణ కేంద్రం లోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వినోద్ కుమార్ మాట్లాడుతూ సంబరాలు బతుకమ్మ అనేది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాన్ని విద్యార్థులకు తెలియజేసే ఒక గొప్ప వేడుక అని ప్రతి ఆడ బిడ్డ అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలాగ చేసుకుంటారని తెలియజేసారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ సంబరాలు జరుపుకన్నారు. బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయి అని అన్నారు. ఈ సంబరాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభంద కారిణి కమిటి కార్య దర్శి ప్రసన్న కుమార్ గౌడ్, సభ్యులు రేగుల్ల శ్రీనివాస్, మెట్టు నితిన్,మేనేజ్మెంట్ భాను తేజ్, ప్రిన్సిపల్ వినోద్ కుమార్,మాతాజీలు శైలజ, మంజుల, లత, సింధూజ, వనిత, ప్రియాంక, స్వరూప,లతికా, ప్రసన్న,సంధ్య, స్వరూప,ప్రియాంక, మానస, సాయి ప్రియా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ కార్యదర్శి తానంకి రాంబాబుకి అభినందన సభ: హాజరైన నల్లగట్ల స్వామిదాస్

**తిరువూరు.** :తిరువూరు నియోజకవర్గం విసన్నపేట మండలం తాతకుంట్ల గ్రామంలో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ సారథ్యంలో, తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ శాసనసభ సభ్యులు నల్లగట్ల స్వామిదాస్ ఆశీస్సులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి తానంకి రాంబాబుకి అభినందన సభ తాతకుంట గ్రామంలో ఏర్పాటు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఎస్సీ సెల్ కార్యదర్శి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు, మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు, అనంతరం పలువురి నాయకులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలియజేశారు, గంపలగూడెం మండలం అధ్యక్షులు కావూరి వినయ్ కుమార్, గంపలగూడెం మండలం జడ్పిటిసి సభ్యుడు కోట శామ్యూల్ ఎస్సీ సెల్ కార్యదర్శికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం నల్లగట్ల స్వామి దాస్ మాట్లాడుతూ నిరంతరం ప్రజా సంక్షేమం కోసమే పోరాడుతామని, పార్టీకి మంచి పేరు తీసుకురావాలని, పేదల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనేనని ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల జడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ ప్రధాన కార్యదర్శి నరేడ్ల వీరారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కోట దాస్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి సిరసాని ప్రకాష్ రావు, జిల్లా నాయకులు లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఓలేటి దుర్గారావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు నెక్కలపు కుటుంబరావు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.....

# సమన్వయంతో పనిచేసి అటవీ సంపద సంరక్షించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి** :జిల్లాలోని రెవెన్యూ, పోలీసు, అటవీ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అటవీ సంపదను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్ డి.వేణు, డీసీపీ కరుణాకర్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో అటవీ నరికివేత జరగడానికి ఎట్టి పరిస్థితుల్లో



అనుమతించడానికి వీలు లేదని, అటవి నరికివేతకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కొత్త అటవీ ఆక్రమణలు అనుమతించవద్దని అన్నారు.ఈ సందర్భంగా



జిల్లా అటవీ అధికారి శివయ్య ఆటవి యొక్క స్థితిగతులపై ప్రొజెక్టర్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసీపి లు కృష్ణ, రమేష్, అటవీ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గెంటేశారు: ఇంటిముందే పిల్లలతో భార్య ధర్నా

**తుంగతుర్తి మండల కేంద్రంలో కొడుకు పుట్టలేదనే సాకుతో భార్య, ఇద్దరు కూతుళ్లను ఇంట్లోంచి తరిమేసిన ప్రబుద్ధుడి నిర్వాకం తన ఇద్దరు ఆడబిడ్డల తో తిండి నీళ్లు లేక రెండు రోజులుగా కూర్చుండిపోయిన పోలీసులు గాని ఒక్క అధికారి గాని కన్నెత్తి చూడకపోవడం శోచనీయం.**

**తుంగతుర్తి** :కొడుకు పుట్టలేదనే సాకుతో భార్య, ఇద్దరు కూతుళ్లను ఇంట్లోంచి తరిమేసిన ప్రబుద్ధుడి నిర్వాకం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాల ప్రకారం.. తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన



పేర్ల కుశలవ సుజాత దంపతుల కూతురు అనురాధ కు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మట్టపల్లి నరసయ్య వెంకటమ్మ దంపతుల కుమారుడు మధు తో 2012 లో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టే వరకు కాపురం సజావుగానే సాగింది. అప్పటి నుండి అత్తింటి వారి వేధింపులు మొదలయ్యాయి .ఆడపిల్లలు పుట్టారనే నెపంతో అత్తింటి వారు తమ కొడుకును విడిచి వెళ్లి పోవాలని మానసికంగా శారీరకంగా హింసించ సాగారు. అలాంటి పరిస్థితిపై తన పుట్టింటికి వెళ్ళిన అనురాధ శుక్రవారం తన అత్తగారింటికి ఇద్దరు బిడ్డలతో కలిసి రాగా మధు.. అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఇంటి ఆరుబయట రాత్రి తన ఇద్దరు బిడ్డలతో కలిసి బిక్కుబిక్కుమంటూ తిండి లేక కూర్చుంది పోయింది. తన ఇద్దరు ఆడబిడ్డల తో తిండి నీళ్లు లేక రెండు రోజులుగా కూర్చుండిపోయిన పోలీసులు గాని ఒక్క అధికారి గాని కన్నెత్తి చూడకపోవడం శోచనీయం.

# పెన్షన్లు పెంచే వరకు పోరాటాన్ని ఆపే ప్రసక్తే లేదు కాళ్ల జంగయ్య

**రంగారెడ్డి** :పెన్షన్లు పెంచాలని మరియు ఇప్పటివరకు దరఖాస్తు చేసుకొని పెండింగ్లో ఉన్న పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి గ్రామ పంచాయతీల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఈరోజు రంగారెడ్డి జిల్లా యాచారం మండలం నంది వనపర్తి.మాల్ గ్రామపంచాయతీ ముట్టడి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ వికలాంగులకు మరియు వృద్ధులు వితంతులు వంటరి మహిళల పెన్షన్లు పెరిగాయి అంటే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పోరాటం వల్ల పెన్షన్లు పెరిగాయని గుర్తు చేశారు.ఎన్నికల ముందు వికలాంగు లకు వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే పెన్షన్లు పెంచుతామని పిసిసి అధ్యక్షుని హోదాలో ఉన్నటువంటి రేవంత్ రెడ్డి గారు ప్రకటన చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టగానే యక్షన్ దారుల సమస్యలను పరిష్కరించకపోవడం విడురంగా ఉందని విమర్శిం చారు. 22 నెలలు గడిచిన పెన్షన్లు పెంచలేదు కొత్త పెన్షన్లు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టిన వెంటనే వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు 2000 నుండి 4000



మరియు వికలాంగులకు 4000 నుండి 6000 మరియు కండరాల క్షణిత గల వికలాంగులకు 15 000 పెన్షన్లను పెంచి ప్రతి నెల ఒకటో తారీకు ఉన్నాయి పెన్షన్లు ఇంటింటికి వెళ్లి ఇస్తుంటే తెలంగాణ ముఖ్యమంత్రి మాత్రం పెన్షన్ దారులను విస్మరించడం ఎంతవరకు సమాజసం అని గుర్తు చేశారు.కనీసం చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణలో పెన్షన్లు పెంచాలని కొత్త పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికి పెన్షన్లు పెంచకపోతే అక్టోబర్ 6 నుండి నవంబర్ రావు ఆరు వరకు ప్రతి మండల కార్యాలయం ముందు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నెల రోజులపాటు దీక్షలు చేస్తామని అప్పటికి స్పందించకపోతే త్వరలోనే చేలో హైదరాబాద్ వికలాంగుల గర్జన లక్షలాదిమంది



పెన్షన్ దారులతో నిర్వహించి పెన్షన్లు సాధించుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ముట్టడి అనంతరం నంది వనపర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గారికి మరియు గ్రామపంచాయతీ కారోబార్ ప్రవీణ్ గార్లకు వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య. జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ సలీం. Msf బ్రాండ్ పట్నం నియోజవర్గ ఇన్చార్జి కందికంటి జగన్ మాదిగ. విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్. ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు కంబాలపల్లి సాయిలు మాదిగ. ఎమ్మార్పీఎస్ నంది వనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు మూలి వెంకటయ్య నంది వనపర్తి విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం బాలరాజ్. మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లవెల్లి పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది

**కన్విక్షన్ శాతం పెంచాలి :**
**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**పెద్దపల్లి** :నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝూ అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ గారు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టు లో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా





చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి 26.04.2022 నాడు భీమారానికి చెందిన ఒక మూగ, చెవిటి అయినటువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన



పోక్సో కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు శ్రీ. కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పినారు. ఇట్టి కేసులో గౌరవ న్యాయమూర్తి నిందితుని కి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 12500 జరిమానా అలాగే బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే. యోసేపు ను సీపీ సన్మానించినారు సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్




భారత పేసర్ అర్షదీప్ సింగ్ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. భారత్ తరపున వంద టీ20 అంతర్జాతీయ వికెట్లు తీసిన తొలి బౌలర్ గా నిలిచాడు. శుక్రవారం అబుధాబిలో ఒమన్ తో జరిగిన మ్యాచ్ లో తన ఈ ఘనత సాధించాడు. కేవలం 64వ మ్యాచ్ లోనే ఈ మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. అత్యంత వేగవంతంగా ఈ మార్కును చేరుకున్న తొలి పేసర్ గా రికార్డులకెక్కాడు. అతనికంటే ముందు అత్యంత వేగంగా రషీద్ ఖాన్ (ఆఫ్గానిస్తాన్), వనిందు హసరంగా (శ్రీలంక) మాత్రమే ఈ మైలురాయిని చేరుకున్నారు. వీరిద్దరూ స్పిన్నర్లు కావడం విశేషం. ఒమన్ బ్యాటర్ వినాయక్ శుక్లాను ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో ఔట్ చేసి, ఈ మైలురాయిని అర్షదీప్ చేరుకోవడం విశేషం. నిజానికి ఈ ఏడాది ప్రథమార్థంలోనే 99 వికెట్ల మైలురాయిని చేరుకున్న అర్షదీప్.. వందో వికెట్ ను చేరడానికి సుదీర్ఘకాలం వెయిట్ చేశాడు. ఫిబ్రవరిలో ముగిసిన ఇంగ్లాండ్ తో టీ20 సిరీస్ తర్వాత భారత్.. మళ్లీ టీ20 మ్యాచ్ లు ఆడకపోవడమే దీనికి కారణం. ఈ సిరీస్ ముగిశాక, ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఆ తర్వాత ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ, ఐపీఎల్, ఇంగ్లాండ్ లో భారత పర్యటన తదితర కారణాలతో ఇండియా పొట్టి ఫార్మాట్ లో ఆడలేదు. ఇటీవల ప్రారంభమైన ఆసియాకప్ తోనే తిరిగి పొట్టి ఫార్మాట్ ను భారత్ మొదలు పెట్టింది. అయితే పాకిస్తాన్, యూఏఈలతో జరిగిన మ్యాచ్ లో అర్షదీప్ కు తుదిజట్టులో అవకాశం రాకపోవడంతో, తను ఒమన్ తో మ్యాచ్ వరకు వెయిట్ చేయాల్సి వచ్చింది. నిజానికి వంద వికెట్ల క్లబ్బులో అర్షదీప్ కంటే ముందు ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా లేదా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా చేరతాడని ఒక దశలో అనిపించింది. ఒమన్ తో మ్యాచ్ కు ముందు పాండ్యా ఖాతాలో 95 వికెట్లు ఉండగా, బుమ్రా ఖాతాలో 92 వికెట్లు ఉన్నాయి. అయితే వీరిద్దరూ ఈ ఫార్మాట్లో రెగ్యులర్ గా ఆడుతుండటం, అర్షదీప్ బెంచ్ కే పరిమితం కావడం తో వంద వికెట్ల క్లబ్బులో తను చేరడంపై సందేహాలు నెలకొన్నాయి. ఏదేమైనా ఒమన్ తో మ్యాచ్ లో తను ఈ అనిశ్చితికి తెరదించాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే ఒమన్ పై ఇండియా చెమటోడ్చి నెగ్గింది. అంతకుముందు అబుధాబి వేదికగా శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 188 పరుగులు చేసింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ స్టన్నింగ్ ఫిఫ్టీ (45 బంతుల్లో 56, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. అనంతరం ఛేజింగ్ లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన ఒమన్.. ఓవర్లన్నీ ఆడి 4 వికెట్లకు 167 పరుగులు మాత్రమే చేసి, ఓడిపోయింది.

# సూర్యకుమార్ బ్యాటింగ్‌కు ఎందుకు రాలేదు



భారత్ – ఒమన్ మధ్య ఆసియా కప్‌లో లీగ్ దశ చివరి మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత బ్యాట్స్‌మెన్‌లు ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోయారు, కానీ ఒమన్ బౌలర్లు భారత్ వికెట్లను వరుసగా కూల్చారు. ఒమన్ భారత్ ఆటగాళ్లలో ఎనిమిది మందిని పెవిలియన్‌కు పంపింది. అయితే పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో బ్యాటింగ్ ప్యాడ్‌లు ధరించి కూర్చున్నాడు, కానీ భారత్ 8 వికెట్లు కోల్పోయిన తర్వాత కూడా బ్యాటింగ్ చేయడానికి రాలేదు. టాస్ సమయంలో మొదట బ్యాటింగ్ ఎంచుకోవడానికి గల కారణాన్ని భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వివరించారు. టాస్ గెలిచిన తర్వాత సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, 'ఈ టోర్నమెంట్‌లో గత రెండు మ్యాచ్‌లలో మాకు మొదట బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. అందుకే ఒమన్‌తో జరిగే మ్యాచ్‌లో మేము మొదట బ్యాటింగ్ చేయాలనుకుంటున్నాము'. కెప్టెన్ మాట్లాడుతూ, 'బ్యాటింగ్ చేయడం ద్వారా మేము జట్టు బ్యాటింగ్ సామర్థ్యాన్ని కూడా చూడాలనుకుంటున్నాము'. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారు, కేవలం భారత జట్టులోని ఆటగాళ్లందరి బ్యాటింగ్‌ను చూడటానికి అతను మైదానం వెలుపల కూర్చున్నాడు. భారత బ్యాట్స్‌మెన్‌లు పరుగులు చేసినప్పటికీ, ఒమన్ బౌలర్లు వికెట్లు తీస్తూనే ఉన్నారు. భారత్ మొదటి వికెట్ 6 పరుగుల వద్ద రెండో ఓవర్లోనే పడిపోయింది. శుభ్‌మన్ గిల్ కేవలం 5 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత దూకుడుగా ఆడుతున్న అభిషేక్ శర్మ 38 పరుగుల వద్ద అవుట్ అయ్యాడు. ఈ రోజు మ్యాచ్‌లో సంజు శాంసన్ భారత్ తరపున అత్యధిక పరుగులు చేశాడు. శాంసన్ 45 బంతుల్లో 56 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించాడు. అక్షర్ పటేల్ 26 పరుగులు, తిలక్ వర్మ 29 పరుగులు, హర్షిత్ రాణా 13 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. ఈ సమయంలో భారత్ వికెట్లు పడుతున్నప్పటికీ, సూర్యకుమార్ యాదవ్ మైదానం వెలుపల కూర్చుని మ్యాచ్ చూస్తూనే ఉన్నాడు. ఓపెనర్లు అభిషేక్ శర్మ – శుభ్‌మాన్ గిల్ నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించారు అభిమానులు. కానీ అనుకున్నట్లుగా జరగలేదు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్లు చివరికి పుంజుకున్నారు. 20 ఓవర్లు ముగిసే సమయానికి 8 వికెట్లు కోల్పోయి మొత్తం 188 పరుగులకు చేరుకుంది. మొదట్లోనే అభిషేక్ శర్మ, శుభ్‌మాన్ గిల్ ఒమన్‌కు చెందిన అహ్మద్ షకీల్ చేతికి చిక్కారు. ఫైసల్ షా రెండో ఓవర్‌లో శుభ్‌మన్ గిల్ ఆఫ్ స్టంప్‌ను పడగొట్టాడు. అయితే, సంజు శాంసన్, అభిషేక్ శర్మ ఇన్నింగ్స్‌కు చక్కదిద్దే ప్రయత్నం చేశారు. స్థిరమైన రేటుతో పరుగులు బౌండరీలు కొట్టారు. పవర్ ప్లే ముగిసే సమయానికి స్కోరు 60–1.15 బంతుల్లో 38 పరుగులు చేసిన అభిషేఖ్ నిష్క్రమించాడు. తర్వాత వచ్చిన హార్దిక్ పాండ్యా ఒకే ఒక్క పరుగు చేసి అవుట్ అయ్యాడు. అయితే, అక్షర్ పటేల్ (13 బంతుల్లో 26) తిలక్ వర్మ (18 బంతుల్లో 29) స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. సంజు శాంసన్ మరో ఎండ్‌లో గోడలా నిలబెట్టాడు (అతను 44 పరుగుల వద్ద ఉన్నప్పుడు క్యాచ్‌ను వదిలేశారు), హాఫ్ సెంచరీ చేశాడు. జట్టు 180o స్కోరును సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.

# పాండ్యా వండర్‌ఫుల్ క్యాచ్




ఆసియా కప్ 2025లో టీమిండియా వరుసగా మూడో విజయం సాధించింది. పసికూన ఒమన్‌పై 21 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత్ విపరీతమైన ప్రయోగాలు చేయడంతో కాస్త ఉత్కంఠభరిత పోరుగా మారింది. బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌లో అందరికి ప్రాక్టీస్ లభించేలా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లాన్ చేశాడు. మొదట తాను బ్యాటింగ్ కు రాకుండా ఇతర బ్యాట్స్‌మెన్లకు అవకాశం ఇవ్వగా.. ఆ తరువాత బౌలింగ్‌లో ఏకంగా ఎనిమిది మందితో బౌలింగ్ చేయించాడు. ఒమన్ ఈ మ్యాచ్‌లో ఓడిపోయినా.. అందరీ హృదయాలను గెలుచుకుంది. బౌలింగ్‌లో భారత్‌ను తక్కువ స్కోరుకే కట్టడి చేసి.. బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా ఆడింది. టీమిండియా బౌలర్లకు పెద్దగా వికెట్లు ఇవ్వలేదు. ఇద్దరు బ్యాట్స్‌మెన్లు అర్ధసెంచరీలతో మెరిశారు. ఒకదశలో ఒమన్ సంచలనం సృష్టించేలా కనిపించింది. అయితే హార్ధిక్ పాండ్యా అద్భుతమైన క్యాచ్ పట్టడంతో మ్యాచ్ టర్న్ అయింది. 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఒమన్ ఓపెనర్లు శుభారంభం అందించారు. కెప్టెన్ జతీందర్ సింగ్ (32), అమీర్ కలీమ్ తొలి వికెట్‌కు 56 పరుగులు జోడించారు. కలీమ్ 46 బంతుల్లో ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 64 పరుగులు చేశాడు. వన్ డౌన్ బ్యాట్స్‌మెన్ హమ్మద్ మీర్జా (51) కూడా భారత బౌలర్లను ఇబ్బంది పెట్టాడు. ఇక చివర్లో కాస్త హైడ్రామా నెలకొనగా.. పాండ్యా మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఒమన్ జట్టుకు 14 బంతుల్లో 40 పరుగులు అవసరం కాగా.. కలీమ్ దూకుడు మీదున్నాడు. హర్షిత్ రాణా వేసిన బంతిని భారీ షాట్ ఆడాడు. బౌండరీ లైన్ వద్ద హార్దిక్ పాండ్యా చాలా దూరం పరిగెత్తి గాలిలో ఒంటిచెత్తో సూపర్ అందుకున్నాడు. ఈ క్యాచ్‌తో ఒమన్ గెలుపు ఆశలు ఆవిరి అయ్యాయి. మ్యాచ్ పూర్తిగా భారత్ చేతుల్లోకి వచ్చేసింది. పాండ్యా అందుకున్న క్యాచ్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇక టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 188 పరుగులు చేసింది. ఓపెనర్ అభిషేక్ శర్మ కేవలం 15 బంతుల్లో ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 38 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్ గిల్ 5 పరుగులకే ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్ కు వచ్చిన సంజు సామ్సన్.. అంది వచ్చిన అవకాశాన్ని చక్కగా వినియోగించుకున్నాడు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 56 పరుగులు చేశాడు. పాండ్యా (1) రనౌట్ అవ్వగా.. అక్షర్ పటేల్ (26), తిలక్ వర్మ (29) రాణించారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ కు దిగలేదు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, జితెన్ రామానంది, ఆమిర్ కలీం తలా రెండు వికెట్లు తీశారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు సంజూ శాంసన్‌కు దక్కింది. ఈ విజయంతో భారత్ టేబుల్ టాపర్‌గా సూపర్–4లో ప్రవేశించింది. ఆదివారం పాకిస్థాన్‌తో తలపడనుంది.

# సూపర్-4లో భారత్‌కు భారీ ముప్పు

ఆసియా కప్ 2025లో భాగంగా మరోసారి భారత్–పాక్ పోరుకు రంగం సిద్ధమైంది. సెప్టెంబర్ 21న దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఇరు జట్లు సూపర్–4 తొలి మ్యాచ్‌లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించినప్పటికీ.. సూపర్–4లో టీమిండియా అప్రమత్తంగా ఉండటానికి 5 ముఖ్య కారణాలు ఉన్నాయి. పాకిస్థాన్ క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత అంచనాకు అందని జట్టుగా పరిగణిస్తారు. వారు గెలిచే మ్యాచ్‌లను కూడా ఊహించని విధంగా కోల్పోతారు. అదే విధంగా ఓడిపోయే మ్యాచ్‌లను కూడా గెలిచేస్తారు. ఇటీవల కాలంలో ఫామ్ సరిగ్గా లేకపోయినా.. ఒకే మ్యాచ్‌లో జట్టు మొత్తం తమ ఆటతీరును మార్చేసి ప్రమాదకరంగా మారే సత్తా వారికుంది. పాక్ జట్టును తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు. ఏ జట్టు అయినా ఎక్కువ కాలం మంచి ఫామ్ లో ఉన్నప్పుడు.. అప్పుడప్పుడు ఓ చెత్త మ్యాచ్ ఆడే అవకాశం ఉంటుంది. 2023 ప్రపంచ కప్ ఫైనల్లో భారత జట్టుకు ఇదే జరిగింది. టీమిండియా టీ20 ఫార్మాట్లో చాలా కాలంగా అద్భుతంగా రాణిస్తోంది. ఒకవేళ పాకిస్థాన్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌లో ఇలాంటి ప్రదర్శన ఎదురైతే.. అది భారత్‌కు ఇబ్బందికరంగా మారుతుంది. గత 7 మ్యాచ్‌లలో పాకిస్థాన్ పై భారత్ ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. పాకిస్థాన్ జట్టుకు దుబాయ్ స్టేడియంలో ఆడిన అనుభవం చాలా ఎక్కువ. ప్రపంచ కప్ చరిత్రలో భారత్ కు పాకిస్థాన్ చేతిలో ఒక్కసారి మాత్రమే ఓటమి ఎదురైంది. అది కూడా దుబాయ్ స్టేడియంలోనే కావడం గమనార్హం. పాకిస్థాన్ ఈ మైదానంలో 35 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడింది. ఇతర ఏ జట్టు కూడా 15 కంటే ఎక్కువ మ్యాచ్‌లు ఆడలేదు. ఈ మైదానంపై ఉన్న అవగాహన వారికి ఒక అదనపు బలంగా పనిచేస్తుంది. గ్రూప్ మ్యాచ్‌లో భారత జట్టు చేతిలో పాకిస్థాన్ అవమానాన్ని ఎదుర్కొంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడం, ఆ తర్వాత ఏకపక్షంగా ఓడిపోవడం, మ్యాచ్ తర్వాత కూడా కరచాలనం చేయకపోవడం వంటి ఘటనలు పాకిస్థాన్ ఆటగాళ్లలో ప్రతీకార జ్వాలలను రగిలించాయి. దీనికి తోడు రిఫరీని తొలగించాలనే వారి డిమాండ్ కూడా తిరస్కరించబడింది. ఐసీసీ కూడా వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఇవన్నీ కలిసి పాకిస్థాన్‌కు మరింత కసిని పెంచుతాయి. 2022లో టీ20 ఫార్మాట్లో జరిగిన ఆసియా కప్‌లో కూడా ఇదే యూఏఈలో భారత్ పాకిస్థాన్‌పై గ్రూప్ మ్యాచ్‌లో విజయం సాధించింది. కానీ ఆ తర్వాత సూపర్–4లో పాకిస్థాన్ టీమిండియాను ఓడించింది. ఆ మ్యాచ్ కూడా ఇదే మైదానంలో జరిగింది. అదే చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవడం భారత జట్టుకు చాలా అవసరం. గతంలో ఎదురైన ఓటమిని భారత్ దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా ఆడాలి.

# ఇర్ఫాన్ పఠాన్, అఫ్రిదీల మధ్య మాటల యుద్ధం

పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ తరచూ కాంట్రవర్సీలతో వార్తల్లో నిలుస్తుంటాడు. కొంతకాలంగా టీమ్‌ఇండియా మాజీ ఆటగాడు ఇర్ఫాన్ పఠాన్– అఫ్రిదీకి మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా మరోసారి అఫ్రిదీ అలాంటి కామెంట్సే చేశాడు. గతనెల ఇర్ఫాన్ పఠాన్ ఓ స్పోర్ట్స్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాకిస్థాన్ పర్యటనలో అఫ్రిదీతో జరిగిన ఓ సంఘటన గురించి చెప్పాడు. అయితే అప్పుడు ఇర్ఫాన్ చెప్పింది అంతా అబద్ధమేనని అఫ్రిదీ విరుచుకుపడ్డాడు. 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సందర్భాన్ని ఇర్ఫాన్ ఆ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. "మేం 2006లో పాకిస్థాన్ పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు (పాక్ ప్లేయర్లు) కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్‌కు మా ఫ్లైట్‌లోనే వచ్చారు. నేను నా సీట్‌లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రి అయ్యావు' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి"అయితే అప్పుడే రజాక్ అక్కడ దొరికే కొన్ని రకాల ఫుడ్ ఐటమ్స్ గురించి నాకు చెప్పాడు. వెంటనే నేను 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు' అని రజాక్ అన్నాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను రిప్లై ఇచ్చాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను ఇంటర్వ్యూలో ఇర్ఫాన్ వివరించాడు. నెలకింద ఇర్ఫాన్ మాట్లాడిన ఈ మాటలకు అఫ్రిదీ తాజాగా కౌంటర్ ఇచ్చాడు. అతడిపై ఫైర్ అయ్యాడు. ఎవరైనా వ్యక్తి వెనకాల ఏదైనా మాట్లాడడం ఈజీనే, కానీ ఫేస్ టు ఫేస్ మాట్లాడాలని అన్నాడు. అలాగే తనతో సూటిగా మాట్లాడాలని సవాల్ విసిరాడు. "ఏదైనా సూటిగా మాట్లాడేవాళ్లనే నేను ప్రత్యర్థులుగా భావిస్తాను.



# గీత... పవన్ కల్యాణ్ 'ఓజీ'లో శ్రియా రెడ్డి పవర్ ఫుల్ లుక్




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ కథానాయకుడిగా, యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్) సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర బృందం ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తాజాగా ఈ సినిమా నుంచి నటి శ్రియా రెడ్డి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా, అది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో శ్రియా రెడ్డి 'గీత' అనే కీలక పాత్ర పోషిస్తున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆమె చీరకట్టులో కనిపిస్తూనే, తీవ్రమైన కోపంతో తుపాకి ఎక్కుపెట్టి కనిపించారు. ఈ ఇంటెన్స్ లుక్ సినిమాలోని ఆమె పాత్ర ఎంత శక్తివంతంగా ఉండబోతుందో తెలియజేస్తోంది. అయితే, గీత అంత ఆగ్రహంతో ఎవరిపై గన్ గురిపెట్టిందనే విషయంపై ప్రేక్షకుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే మరో ఐదు రోజులు ఆగాల్సిందేనని తెలుస్తోంది. ఈ సినిమాతో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ టాలీవుడ్‌కు పరిచయం అవుతుండగా, ప్రియాంకా అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన అర్జున్ దాస్ బాక్సింగ్ పోస్టర్‌కు కూడా అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రకాశ్ రాజ్, శామ్ వంటి ప్రముఖ నటులు ఇతర ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు.
డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. 'ఓజీ' సెప్టెంబర్ 25న తెలుగుతో పాటు పలు భారతీయ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# "వాషి యో వాషి"

## "ఓజీ వార్నింగ్ స్టెప్"

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజీ థియేట్రికల్ ట్రైలర్ ఈ ఆదివారం గ్రాండ్‌గా విడుదల కానుంది. సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా సెప్టెంబర్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అవుతోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ఎమ్రాన్ హాష్మీ శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపించనున్నారు. ట్రైలర్‌కు ముందు మేకర్స్ ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్ ఇచ్చారు. "వాషి యో వాషి" పేరుతో జపనీస్ హైకూ (కవిత)ని పవన్ కళ్యాణ్ స్వయంగా పాడి రిలీజ్ చేశారు. ఈ చిన్న కవితలో గద్దను ఎలా నేలకేసి కొట్టాలో వివరించబడింది. పవన్ కళ్యాణ్ శైలి, ఎనర్జీతో రాసిన ఈ రీసిటేషన్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ అభిమానుల్లో ఉత్సాహం నింపింది. రిలీజ్ చేసిన వీడియోలో పవన్ కళ్యాణ్ %-% ఎమ్రాన్ హాష్మీ మధ్య చోటుచేసుకున్న ఇంటెన్స్ సీన్స్ కూడా చూపించారు. పవన్ కళ్యాణ్ డైలాగ్ డెలివరీ, ఆయన గంభీరా పాత్ర ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్‌మెంట్ క్రియేట్ చేశాయి. యాక్షన్, డ్రామా, హీరోయిజాన్ని మిళితం చేస్తూ సుజీత్ ఫ్యాన్స్‌కి పండగలాంటి సినిమా చూపించబోతున్నట్టు అనిపిస్తోంది. ఇప్పుడు అభిమానుల పెద్ద ప్రశ్న %-% ఓజీ పవన్ కళ్యాణ్ కోసం ఎదురుచూస్తున్న బ్లాక్‌బస్టర్ అవుతుందా? స్టైలిష్ విజువల్స్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లు, థమన్ మ్యూజిక్ కలిసిపోవడంతో సినిమా మీద అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా, ఈ సెప్టెంబర్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా ట్రైలర్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

# రామ్ చరణ్ కి జోడీగా కృతిసనన్ ?




రామ్ చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న పెద్ది షూటింగ్ ముగింపు దశకు చేరుకుంటోంది. చిత్రీకరణ మొదలైన నాటి నుంచి విరామం లేకుండానే పని చేయడంతో? షూటింగ్ ఎక్కడా డిస్టర్బ్ కాలేదు. ఈ నెలాఖరుకల్లా చిత్రీకరణ ఓ కొలిక్కి వచ్చేస్తుంది. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో సుకుమార్ కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటికే ఆర్సీ 17 ప్రకటించడంతో కొన్ని రోజులుగా సుకుమార్ ఆ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారు. తాజాగా ప్రీ ప్రొడక్షన్ పనులు వేగవంతం చేసారు.పనులు వేగవంతం చేసారు. అయితే సినిమాలో హీరోయిన్ ఎవరు? అన్నది ఇంత వరకూ ఖరారు కాలేదు. టెక్నికల్ టీమ్ వరకూ సుకుమార్ పెద్దగా వర్కౌట్ చేయాల్సిన పనిలేదు. తన పాత టీమ్ ఎప్పుడూ సిద్దంగానే ఉంటుంది. డీవోపీ, సంగీత దర్శకుల విషయంలో ఆయన కొత్తవాళ్లను వెతుక్కోవాల్సిన పనిలేదు. ఆ ఇద్దరు సుకుమార్ కు అన్ని రకాలుగా అండగా నిలబడతారు. అక్కడే సుకుమార్ కి సగం పని పూర్తయిపోతుంది. తాను నమ్మిన అసిసెంట్లు, అసోసియేట్ డైరెక్టర్లు అంతే కమిట్ మెంట్ తో పని చేస్తారు. ఆ రకంగా బ్యాకెండ్ లో సుకుమార్ కి మంచి టెక్నికల్ టీమ్ ఉంది. మరి సినిమాలో హీరోయిన్ సంగతేంటి? అంటే బాలీవుడ్ నటి కృతిసనన్ ని ఎంపిక చేసే ఆలోచన లో ఉన్నట్లు లీకైంది. సుకుమార్ రాసిన హీరోయిన్ పాత్రకు కృతి సనన్ పర్ఫెక్ట్ గా సూటువుతందని..తన మీద మళ్లీ ప్రత్యేకంగా ఫోటో షూట్..ఆడిషన్ లాంటివి చేయకుండానే ఎంపిక చేయొచ్చని భావిస్తున్నారట. గతంలో సుకుమార్ తో పని చేసి అనుభవం కృతి సనన్ కి ఉంది. మహేష్ హీరోగా నటించిన వన్ సినిమాలో ఈ భామనే హీరోయిన్. టాలీవుడ్ లో డెబ్యూ చిత్రమిదే.

# వెజిటేరియన్ గా మారి షాకిచ్చిన స్టార్ హీరోయిన్ రష్మిక

కన్నడ ఇండస్ట్రీలో కెరీర్ ను స్టార్ట్ చేసిన రష్మిక మందన్నా, తర్వాత ఛలో సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తక్కువ టైమ్ లోనే స్టార్ హీరోల సరసన నటిస్తూ నేషనల్ క్రష్ గా పేరు తెచ్చుకున్నారు. పుష్ప ఫ్రాంచైజ్ సినిమాలతో పాటూ యానిమల్, ఛావా సినిమాలు రష్మికకు దేశవ్యాప్తంగా ఫ్యాన్స్, ఫాలోవర్లను పెంచడమే కాకుండా అమ్మడికి ఆ సినిమాలు విపరీతమైన స్టార్‌డమ్ ను తెచ్చిపెట్టాయి. వెజిటేరియన్ గా మారిన రష్మిక తక్కువ టైమ్ లోనే విపరీతమైన స్టార్‌డమ్ ను సంపాదించుకున్న రష్మిక తన లైఫ్ స్టైల్ లో వచ్చిన ఓ పెద్ద మార్పును వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను మాంసం తీసుకోవడాన్ని పూర్తిగా మానేసి పూర్తి శాకాహారిగా మారానని చెప్పిందీ కన్నడ బ్యూటీ. రష్మిక చెప్పిన ఈ వార్త ప్రేక్షకులతో పాటూ సినీ ఇండస్ట్రీలో కూడా క్యూరియాసిటీని పెంచింది. అవన్నీ మానేశా.. కెరీర్ స్టార్టింగ్ నుంచి రష్మిక ఫిట్‌నెస్ విషయంలో ఎప్పుడూ ఫోకస్డ్ గానే ఉండేవారు. తన డైట్ నుంచి వర్కవుట్స్ వరకు ప్రతీదీ ఫాలో అయ్యే రష్మిక తన డైలీ రొటీన్ ను షేర్ చేసుకున్నారు. డైటీషియన్ చెప్పినట్టు తన ప్రతీ రోజూ ఒక లీటర్ వాటర్ మరియు ఆపిల్ సైడర్ వెనిగర్ తో తన రోజు మొదలవుతుందని చెప్పిన రష్మిక, భారీగా భోజనం చేయడం, అన్నం తినడం, రాత్రిపూట ఎక్కువ తినడం మానేశానని చెప్పారు. వాటితో పాటూ టమోటా, బంగాళదుంప, దోసకాయ లాంటి రెగ్యులర్ కూరగాయాలను అలెర్జీ వల్ల మానేసినట్టు రష్మిక తెలిపారు. కేవలం ఆహారం మాత్రమే కాకుండా యాక్టివ్ గా ఉండటానికి ప్రతీ రోజూ సాయంత్రం వర్కవుట్స్ చేస్తానని చెప్పడంతో రష్మిక తన లైఫ్ స్టైల్ విషయంలో ఎంత ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక రష్మిక కెరీర్ విషయానికొస్తే ప్రస్తుతం ది గర్ల్‌ఫ్రెండ్, థామా, కాక్‌టెయిల్2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇవి కాకుండా పలు సినిమాల్లో కూడా రష్మిక నటించనుందని వార్తలు వినిపిస్తున్నాయి.



# లిప్ లాక్స్ తో కిరణ్ అబ్బవరం ఘాటైన బిల్డప్



టాలెంటెడ్ నటుడు కిరణ్ అబ్బవరం కే ర్యాంప్ సినిమాతో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు రానున్నారు. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీగా ఉంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఈ టీజర్ ఆద్యంతం నవ్వులు పూయిస్తుంది.ఇందులో కిరణ్ కుమార్ పాత్రలో పక్కింటి కుర్రాడిలా, కాలేజీ స్టూడెంట్ గా కనిపిస్తున్నారు. ఆకతాయి విషయాల్లో తండ్రికి తగ్గ కొడుకుగా కనిపించనున్నారు. ఆయన తమ ఫ్రెండ్స్ తో చేసే అల్లరి పనులు ఆకట్టుకుంటున్నాయి. హీరోకు తగ్గట్లే హీరోయిన్ క్యారెక్టర్ కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ హీరో